# సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

**- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**





పాలేరు, ఆగస్ట్ 21(తీన్మార్ న్యూస్): కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కందాళ ఉపేందర్ రెడ్డి కామెంట్స్ కామెంట్స్ చేసారు. నామీద నమ్మకం తో రానున్న ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కచ్చితంగా కలిసి కట్టుగా పనిచేసి ఎన్నికలో విజయం సాధించి కేసీఆర్ మన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాలేరు నుంచి వేరేవాళ్ళు కూడా టిక్కెట్ ఆశించారు. ప్రజాస్వామ్యంలో ఇవన్నీ మాములే అన్నారు. నాకు ఎవరి మీద అసంతృప్తి, బాధ గానీ లేదు, తుమ్మల నాగేశ్వరరావు కూడా టిక్కెట్ ఆశించారు. ఆయన తో కూడా కొంతమంది ఉన్నారు. వారందరినీ పార్టీ కోసం పనిచేయాలని, అందరినీ కలుపుకుని పోతా అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ చెప్తారు. ఎలక్షన్ ల వరకే పార్టీలు, తరువాత ప్రజలంతా మనవాళ్లే అని చెప్పేవారు అన్నారు. నేను కూడా అలాగే ఉన్నాను అని అన్నారు. నియోజకవర్గ ప్రజలు నన్ను నాలుగున్నర సంవత్సరాలుగా చూస్తున్నారు. నాకు సాధ్యమైనంత వరకు అందరికీ మంచి చేయాలనే కోరుకుంటా, రానున్న ఎన్నికల్లో పాలేరు ప్రజలందరూ ఒకసారి ఆలోచించి మంచి మనసుతో నన్ను దీవించండి అని కోరారు.

ఎన్నికల సమయంలో ఎక్కడెక్కడ వారో వస్తారు. ఏవేవో మాట్లాడుతారు. అవన్నీ సాధారణం నిజంగా మీకోసం ఆలోచించే వారెవరో ఆలోచించి ఓటు వేయాలనీ అన్నారు. మీకు మరో ఐదేళు మరింత మెరుగైన సేవ చేసేందుకు అవకాశం కల్పించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, నాలుగు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలకపాత్ర

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





ములుగు, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలంతో కలసి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా సెక్టార్ అధికారుల నియామకం చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు.

సెక్టార్ అధికారులు రిటర్నింగ్ అధికారులకు కేటాయించ బడతారన్నారు. సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారికి క్షేత్ర స్థాయిలో కళ్ళు, చెవుల వంటి వారన్నారు. ఒక్కో రిటర్నింగ్ అధికారి క్రింద 20 నుండి 30 సెక్టార్లు వుంటాయని, ఒక్కో సెక్టార్ అధికారికి 10 నుండి 20 పోలింగ్ కేంద్రాల పరిధి ఉంటుందని అన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్టీరియల్ అధికారాలు ఇస్తారన్నారు. సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్ తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని వసతులు, రూట్ మ్యాప్ వసతులు, ఓటర్లకు అనుకూలతలు పరిశీలించాలని అన్నారు. తమ పరిధిలోని ప్రాంతంలో సోషల్, కమ్యూనిటీ, పొలిటికల్ పరిస్థితులు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమని, ఎన్నికలకు ఎలక్టోరల్, ఇవిఎం, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది కీలకమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఎన్నికలు క్రొత్తగానే చూడాలని, ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని, ప్రతి దశను సీరియస్ గా తీసుకోవాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ పై సెక్టార్ అధికారులకు, సెక్టార్ పోలీస్ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి అశోక్ కుమార్, ఏ ఎస్ టి సంకీర్త్, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణుగోపాల్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, తహసీల్దార్లు విజయ భాస్కర్, రాజ్ కుమార్, రమాదేవి, సలీం, సంధ్యారాణి, వీరాస్వామి, సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ముదిరాజ్ యువజన అధ్యక్షునిగా గసం నర్సింహ

మక్తల్, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): తెలంగాణా ముదిరాజ్ మహా సభ నారాయణా పేట జిల్లా యువత అధ్యక్షునిగా గాసం నర్సింహను ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు ముదిరాజ్ సరఫ్ నాగరాజ్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ,

తెలంగాణా ముదిరాజ్ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దా విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి గుండ్ల పల్లి శ్రీను ఆదేశాలనుసారం గాసం నర్సింహ ను యువత అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సంధర్భంగా నర్సింహ మాట్లడుతూ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ కార్యకలాపాలపై కట్టుబడి ఉంటానని అన్నారు. నా పై నమ్మకము ఉంచి యువత అధ్యక్షునిగా పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో నారయణ పెట జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాలమూరు యాదగిరి, లింగప్ప, లక్ష్మి నారాయణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్**



ములుగు, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ డి.వేణుగోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (36) దరఖాస్తులు రాగా, అందులో (18) రెవెన్యూ, (2) పెన్షన్, (2) 2 బి హెచ్ కే, (14) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి.

స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రసూన రాణి, డిఆర్డిఓ నాగపద్మజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డి డబ్ల్యు ఓ ప్రేమలత, డి సి ఎస్ ఓ అరవింద్ రెడ్డి, డి ఎం డి సి ఎస్ ఓ రాములు, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వరరావు, డి పి ఓ వెంకయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ్ భాస్కర్, చీఫ్ ప్లానింగ్ అధికారిప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తూల రవి, ఏ టి డి ఓ దేశిరాం, జిల్లా వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నంది వనపర్తి గ్రామంలో ఘనంగా పోచమ్మతల్లి అమ్మవారి బోనాలు

**-ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ ఉదయశ్రీ బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటీ చంద్రశేఖర్ రెడ్డి**

యాచారం, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): శ్రావణమాసం పురస్కరించుకొని పోచమ్మ తల్లి అమ్మ వారి బోనాల ఉత్సవాలు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నంది వనపర్తి పోచమ్మ అమ్మవారి ఆలయంలో బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పోతురాజుల వ్యాసాలు శివసత్తుల ఆటపాటలతో ఊరేగింపు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాలు నిర్వచనం అని ప్రతి



ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. అనంతరం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవ కమిటీ సబ్యులు శేఖర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.


## శ్రీనివాస స్టోన్ క్రషర్ క్వారీలో

# వ్యక్తి దుర్మరణం

**మృతుడు చతిస్గడ్ వాసిగా గుర్తింపు**

**ఐపీసీ సెక్షన్ 304ఏ ప్రకారం కేసు నమోదు**











ఆత్మకూర్, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): గత శనివారం హన్మకొండ జిల్లా పరిధిలో గల ఆత్మకూర్ మండలం కొత్తగట్టు గ్రామ సమీపంలోని శ్రీనివాస స్టోన్ క్రషర్ క్వారీలో ఓ నిండు ప్రాణాన్ని అక్కడి నిర్లక్ష్యం బలికొన్నది.. కాగా అట్టి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. దుర్మారణం పలైన వ్యక్తి పేరు లక్ష్మణ్ రాం నేతం తండ్రి గుండారాం నేతం, గోండు ఆదివాసీ, వయస్సు 45, నారాయణపూర్, చతిస్గడ్ గా ప్రాథమిక విచారణలో పోలీసులు వెల్లడించారు. కాగా ప్రమాదం జరిగిన రోజే మృతదేహాన్ని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ సంఘటనపై ఐపీసీ సెక్షన్ 304ఏ కేసు నమోదు చేసి ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విచారణ చేపడుతున్నట్లుగా సమాచారం.

# యువత స్వయం కృషితో ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలి

**- టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ చౌరస్తా లో అనాజ్ పూర్ గ్రామ వాస్తవ్యుడు జొన్నల నర్సింగ్ యాదవ్ ఏర్పాటు చేసిన ఎఎన్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటర్ షాప్ ను సోమవారం రోజు ఉదయం టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న డిజిటల్ యుగంలో ఇలాంటి ఫ్లెక్సీ ప్రింటర్స్ ప్రజలకు, రాజకీయ నాయకులకు, వ్యాపారస్తులకు ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని, ఇలాంటి వాటిని స్వయంకృషితో మరో నలుగురికి ఉపాధినివ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జెడ్పిటిసి సభ్యులు బింగి దేవదాస్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త



ప్రభాకర్ గౌడ్, ఎంపిటిసి తాటిపెల్లి సౌమ్య రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ చెరుకు కావ్య శివశంకర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు గౌస్, బుర్ర చంద్రంగౌడ్, పంది పెంటయ్య, బుర్ర దాసు గౌడ్, మునుకుంట్ల శ్రీధర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, సీహెచ్ భాస్కరచారి, లింగం, శ్రీకాంత్ గౌడ్, మహేందర్, నాతి ప్రదీప్ గౌడ్, బత్తిని వెంకటేశ్, కిష్టయ్య, రఘు, వెంకటేష్, ఏర్పుల ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు






పాలేరు, ఆగస్ట్ 21(తీన్మార్ న్యూస్): సోమవారం సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ నియోజకవర్గాల అభ్యర్థులు జాబితాలో పాలేరు సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా పేరు ఖరారు కావడంతో కూసుమంచి మండల బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రధాన కూడలిలో కందాలకు జై కొడుతూ టపాసులు కాల్చి, స్వీట్స్ తినిపిచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్బంగా డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాట్లాడారు. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కి అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తప్పకుండా ఎమ్మెల్యే కందాళ ను భారీ మెజారిటీతో గెలిపించుకొని అభివృద్ధిని కొనసాగిస్తామని అన్నారు. ప్రతి కార్యకర్త కందాల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలని అన్నారు. మంచి మనసున్న ఎమ్మెల్యే ను గెలిపించుకుంటే కులమతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తారని అన్నారు. ఎమ్మెల్యేగా కందాల ఉపేందర్ రెడ్డిని గెలిపించి సీఎం కేసీఆర్ కు గిఫ్ట్ గా ఇవ్వబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరీ శేఖర్, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, అత్మకమిటి చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం లో పర్యటిస్తున్న కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే ప్రభు చౌహాన్

దేవరకొండ, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన అసెంబ్లీ సమావేశానికి ముఖ్య అతిథిగా కర్నాటక మాజీ మంత్రివర్యులు 4 వ సారి గుల్బర్గా శాసనసభ్యులు ప్రభు చౌహాన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎంతో సమర్థులు ప్రజా సమస్యలపై ఎంతో గొప్పగా పోరాడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం లో కూడా పార్టీ జండా ఎగురవేయాలని ఆ దిశగా కార్యకర్తలు ముందుకు సాగాలని వారు అన్నారు. కార్యకర్తలతో కలిసి భోజనం చేసి అనంతరం సోషల్ మీడియా కన్వీనర్ లతో సమావేశం నిర్వహించారు. అనంతరం దేవరకొండ పట్టణ కేంద్రంలో గోడ లపై వేసిన కమలం పువ్వు గుర్తులను పరిశీలించడం జరిగింది.

అసెంబ్లీ కన్వీనర్ ఏ టి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్, బెజవాడ శేఖర్, వివిద మండలాల అధ్యక్షులు గుండాల అంజయ్య, వానం నరేందర్ రెడ్డి, శివర్ల రమేష్, పబ్బు సైదులు, బహుదూర్ సింగ్, అంజి నాయక్, మల్గిరెడ్డి వెంకట్ రెడ్డి, పేర్ల జితేందర్, కౌన్సిలర్ మురళి,



సర్పంచ్ లు బ్రహ్మ చారి, శ్రీను, డిండి ఎంపీటీసీ ఏ టీ రాధిక, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్,తిరుపతి గౌడ్,చండీశ్వర్, సహదేవ్, హరి, అప్పం అజయ్, సైదులు, మహేష్, జహీర్, యాదగిరి, పాండు, సోమిడి రాజుఅన్ని మండలాల ప్రదాన కార్యదర్శులు , మండల పదాధికారులు, మోర్చ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## అటు విందు- ఇటు విద్రోహం..

బ్రిటిష్ ప్రధాని రిషి సునాక్ భారతీయ సంప్రదా యాలను గౌరవిస్తూ ఈనెల17వతేదీన లండన్‌లో మకర సంక్రాంతి ఉత్తరాయణం ప్రవేశం సందర్భంగా తన కార్యాలయంలో వారికి,దౌత్యవేత్తలకూ అరిటాకుల్లో భారతీయ వంటకాలతో విందు ఏర్పాటు చేశారు. యూర ప్‌లో భారతీయుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ విందుకు వివిధ దేశాల్లో ఉంటున్న భారతీయులను ఆహ్వానించారు.రిషి సునాక్ బ్రిటన్‌లో స్థిరపడిన భార తీయ కుటుంబానికి చెందిన వారు. కాగా, ఆయన ఇన్ఫో సిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి అల్లు డన్న సంగతి తెలిసిందే. ఆయన అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పెక్కు సవాళ్ళను ఎదుర్కొం టున్నారు. వాటి లో ఖలిస్తాన్ వాదుల దాడులు ముఖ్యమైనవి.కెనడా కేం ద్రంగా ఖలిస్తాన్ వాదులు తమ కార్యకలాపాలను వివిధ దేశాల్లో విస్తరింపజేస్తున్నారు.ఆస్ట్రేలియాలో ఇటీవల హిందూ ఆలయాలను ధ్వంసం చేశారు.ఈ విష యమై ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బేన్స్ ఇటీవల ఢిల్లీ%ు% సంద ర్శించినప్పుడు ఆయన దృష్టికి మన ప్రధాని నరేంద్రమోడీతెచ్చారు.ఆయనఈ విషయమై త గిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కెనడా ప్రభుత్వంతో కూ డా మన ప్రభుత్వం ఈ విషయమై సంప్రదింపులు జరుపుతోంది.ఖలిస్తాన్ ఉద్యమం 80వ దశకంలో ఎక్కువగా ఉన్న మాట నిజమే అయినా, ఇప్పుడు ఎక్కడా లేదు. తల్లివేరు నుంచి పిల్లవేరు పుట్టుకొచ్చినట్టు ఆ ఉద్యమ ప్రభావంతో ఎదిగిన అమృతపాల్ సింగ్ పంజాబ్‌లో అల జడి సృష్టిస్తున్నారు.ఇటీవల తన అనుచరుణ్ణి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అమృతసర్ సమీపంలోని ఒ క పోలీసు స్టేషన్ వద్ద సాయుధులైన వేలాది మందితో పెద్ద ప్రదర్శన నిర్వహించారు.ఆ ప్రదర్శన సందర్భంగా అత డి అనుచరులు తుపాకులు,కృపాణాలు ఎక్కు పెట్టినా, పోలీసులు సంయమనంతో వ్యవహరించడం వల్ల ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. అమృ తపాల్ సింగ్ కోసం పోలీసులు వందకార్లతో వెం టాడి నప్పటికీ అతడు దొరికినట్టే దొరికి పారిపోయా డు.అతడు నేపాల్ మీదుగా కెనడా పారిపోయేందుకు ప్రయత్ని స్తున్నట్టు పోలీసులకు స్పష్టమైన సమాచారం అందింది. పోలీ సుల్లో అతడి ఏజెంట్లు ఉన్నారు. పోలీ సులు వెంటా డుతున్నప్పుడు పంజాబ్‌లోని మోగా జిల్లాలో అతడు మరో కారు ఎక్కి పోలీసుల కన్నుగప్పి పారిపో యాడు. అతడి కోసం పంజాబ్‌లో ఇంటర్‌నెట్‌ని నిలిపి వేసి రాష్ట్రా న్ని అష్ట దిగ్బంధనం చేశారు. లండన్‌లో భార తీయ పతాకాన్ని దించి వేయడంలో భారత కాన్సులేట్ అధికా రుల ప్రమేయం ఉందని భావిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపిస్తున్నారు. భారత పతాకాన్ని అవ మా నించడం ద్వారా సునాక్ ప్రతిష్టను దెబ్బతీయడమే ఖలిస్తాన్ వాదుల యత్నంగా కనిపిస్తోంది. ఖలిస్తాన్ వాదులు మన దేశంలోని పంజాబ్‌లోనూ, సరిహద్దు ప్రాంతాల్లో అలజడి సృష్టించేందుకు ప్రయత్ని స్తున్నారు. అతడికి విదేశాల నుంచి నిధులు వస్తున్నాయి. ముఖ్యం గా ఐఎస్ఐ నుంచి భారీగా నిధులు వస్తున్నట్టు సమా చారం.లండన్‌లో భారీ సెక్యూరిటీ ఉన్నప్పటికీ భారత దౌత్య కార్యాలయంలో భారత పతాకాన్ని లాగి చించివేశారంటే ఖలిస్తాన్ వాదులకు వివిధ స్థాయిల్లో మద్దతుదారులు ఎంత మంది ఉన్నారో స్పష్టం అవు తోంది. అమృతపాల్ సింగ్ అనుచరులు ఐదుగురిని అరెస్టు చేసినట్టు పంజాబ్ డిజిపి తెలిపారు.పంజాబ్‌లో అధికారం చేతులు మారిన తర్వాత ఖలిస్తాన్ వాదులు చెలరేగుతున్నారు.వారికి స్థానిక రాజకీయ నాయకుల ప్రాపకం లభిస్తోంది.అకాలీదళ్ హయాంలో డ్రగ్స్ స్మగ్లిం గ్‌లో తోడ్పాటునందించిన మాజీఉప ముఖ్యమంత్రి సుఖబీర్ సింగ్ బావమరిది ఈ వ్యాపారం ఒక సారి అరెస్టు అయ్యాడు.ఇప్పటికీ డ్రగ్స్ స్మగ్లర్ల ముఠాలకూ,ఖలిస్తాన్ నాయకులకు సంబంధాలున్నాయి. భారత ప్ర భుత్వం తమపై ఉక్కుపాదం మోపుతుండటంతో ఖలిస్తాన్ వా దులు ఇతర దేశాల్లో ప్రవాస భారతీయులను ఇబ్బం దులకు గురి చేస్తున్నారు. దానిలో భాగంగానే పంజాబ్‌లో తాజాగా రెచ్చిపోతున్నారు. మరో వంక బ్రిటిష్ ప్రధాని సునాక్‌ని దెబ్బతీయడానికి ఒక్క ఖలిస్తాన్ వాదులే కాకుండా, బ్రిటన్‌లోని మాజీ పాలకులు,ఇతర పార్టీలకు చెందిన వారు ప్రయత్నిస్తున్నారు. ఆయన తీసుకు వస్తున్న సంస్కరణలు వారికి ఇబ్బంది కలిగిస్తుండటమే ఇందుకు కారణం.పాకిస్తాన్‌లోని కర్తార్‌పూర్ సాహిబ్‌ని సందర్శించే సిక్కు యాత్రికుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ కారిడార్‌ని ప్రారంభించిన తర్వాత ఆ యాత్రికులతో పాటు ఖలిస్తాన్ తీవ్రవాదులు దానిని బాగా ఉపయోగించుకుంటున్నారు.లండన్‌లో భార తీయ పతాకాన్ని దించి వేయడంలో భారత కాన్సులేట్ అధికా రుల ప్రమేయం ఉందని భావిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపిస్తున్నారు. భారత పతాకాన్ని అవ మా నించడం ద్వారా సునాక్ ప్రతిష్టను దెబ్బతీయడమే ఖలిస్తాన్ వాదుల యత్నంగా కనిపిస్తోంది. ఖలిస్తాన్ వాదులు మన దేశంలోని పంజాబ్‌లోనూ, సరిహద్దు ప్రాంతాల్లో అలజడి సృష్టించేందుకు ప్రయత్ని స్తున్నారు. అతడికి విదేశాల నుంచి నిధులు వస్తున్నాయి. ముఖ్యం గా ఐఎస్ఐ నుంచి భారీగా నిధులు వస్తున్నట్టు సమా చారం.లండన్‌లో భారీ సెక్యూరిటీ ఉన్నప్పటికీ భారత దౌత్య కార్యాలయంలో భారత పతాకాన్ని లాగి చించివేశారంటే ఖలిస్తాన్ వాదులకు వివిధ స్థాయిల్లో మద్దతుదారులు ఎంత మంది ఉన్నారో స్పష్టం అవు తోంది. అమృతపాల్ సింగ్ అనుచరులు ఐదుగురిని అరెస్టు చేసినట్టు పంజాబ్ డిజిపి తెలిపారు.పంజాబ్‌లో అధికారం చేతులు మారిన తర్వాత ఖలిస్తాన్ వాదులు చెలరేగుతున్నారు.లిస్తాన్ తీవ్రవా దులకూ, ఐఎస్ఐ తీవ్రవాదులకూ మధ్య ఇప్పటికీ సంబం ధాలు కొనసాగుతున్నాయి. నల్లమందుకు,మాదక ద్ర వ్యాల అక్రమ రవాణా ద్వారా నిధులకు కొరత లేకుండా చూస్న కుంటున్నారు.అమృతపాల్ సింగ్ ఎదుగుదలకు దోహ దం చేస్తున్న అంశాల్లో మాదక ద్రవ్యాల వ్యాపారం ఒకటి.మాదక ద్రవ్యాల వ్యాపారంపై కేంద్రం ఉక్కుపాదం మోపడంతో అమృతపాల్ సింగ్ వర్గీయులు విజృంభిస్తున్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దద్దరిల్లిన ఖమ్మం జిల్లా కలెక్టరేట్

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్**





ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగష్టు 21(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ని ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న 5177 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, లెచిరర్ పోస్టులను భర్తీచేయాలని గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిఈఓ, డీఐఈవో పోస్టులను భర్తీ చేయాలి.

గురుకులాలు సంక్షేమ హాస్టల్లో కేజీబీవీ లలో చదివే విద్యార్థులకు నోట్ అందించాలి.

మన ఊరు మనబడి మన బస్తీ మనబడి పథకాన్ని అన్ని పాఠశాలకు వర్తింపజేసే అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ కార్మికులను నియమించాలి ఖమ్మం జిల్లా కేంద్రంలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి.




ఈ విధంగా విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం ఎన్నికల కోసం ఆర్భాటం పడుతోందని తక్షణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కరించకపోతే ప్రగతి భవనం సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా సహాయ కార్యదర్శులు సాయి, శేషు, వీరేందర్, సరళ, జిల్లా కమిటీ సభ్యులు రాగిణి, సంగీత, నవ్య, నాగలక్ష్మి, నాయకులు వెంకటేష్, దత్తు, స్వామి, నవ్య, ఉదయశ్రీ, శిరీష, తదితరులు పాల్గొన్నారు.





## చెట్టిమల్ల శ్రీకాంత్ ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బి.ఎన్.ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

యాచారం, ఆగష్టు 21(తీన్మార్ న్యూస్): సంపాదించిన దాంట్లో కొంతైనా ధానం చెయ్యాలని మనస్ఫూర్తిగా నమ్మి ఆచరిస్తు, ఆపధలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేస్తు అండగా నిలుస్తున్నారు బిఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి యాచారం మండలం, నందివనపర్తి గ్రామానికీ చెందిన చెట్టిమల్ల శ్రీకాంత్ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడ్డ విషయాని స్థానికుల ద్వార తెలుసుకున్నా బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్‌రెడ్డి మాల్ లో ఉన్న పీపుల్స్ హాస్పిటల్ కి వెల్లి పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు.

అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఆపదలో ఉన్న పేద వారికి బి.ఎన్.ఆర్ ట్రస్ట్



ఎల్లవేళలా అండగా ఉంటుందని తేలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఓరుగంటి శేకర్, తెల్గమల్ల రవి,

పంబాల ఆంజనేయులు, బండి అలెగ్జాండర్, గుండె రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**– బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ, మైనారిటీ నాయకులు**





యాచారం, ఆగష్టు 21(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, నల్లవెల్లి, మాల్ గ్రామాలకు చెందిన 90 మంది మైనారిటీ, బిజెపి, కాంగ్రెస్, సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనారిటీ నేతలు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులమై బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ లో చేరిన మైనారిటీ నేతలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

తమ ప్రభుత్వం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే దెయ్యంగా బిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని స్పష్టం చేశారు. నల్లవేల్లి గ్రామ ఖబరస్తాన్ ప్రహరీ గోడకు 10లక్షల రూపాయల ప్రొసీడింగ్ ని ఎమ్మెల్యే అందజేశారు. చేరిన వారిలో ముఖ్యులు బీజేపీ పార్టీ మండల నాయకులు మందడి ప్రశాంత్ రెడ్డి, బీజేపీ బూత్ అధ్యక్షుడు గెనమోని రమేష్, నల్లవేల్లి గ్రామానికి చెందిన దొడ్డమోని మహేష్, కుర్రోజు బ్రహ్మచారి, ఎండీ మోహిన్, ఎండి దస్తగిరి, ఎండి జావిద్ తదితరులు ఉన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, సీనియర్ నాయకుడు ఓరుగంటి యాదయ్య గౌడ్, పిఏసీఎస్ వైస్ చైర్మన్ కారింగి యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, నాయకులు జిల్లా రాములు, లక్ష్మీపతి గౌడ్, కల్లూరి శివ, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ టికెట్ కోసం ప్రదీప్ గౌడ్ దరఖాస్తు దాఖలు



**– అదికంగా పాల్గొన్న నియోజకవర్గ శ్రేణులు**

దేవరకద్ర ప్రతినిధి, ఆగష్టు 21(తీన్మార్ న్యూస్): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజవర్గ కాంగ్రెస్ తరుపున టికెట్ ఆశిస్తూ టిపిసిసి ప్రధాన కార్యదర్శి,సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ సోమవారం నాడు గాంధీ భవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై ప్రదీప్ గౌడ్ కి మద్దతుగా నిలిచారు. ఈ సంధర్భంగా పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడారు. ముప్పై ఐదేండ్ల అనుభవంతో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉన్న ప్రదీప్ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజల చేత ఎన్నుకోబడి గతంలో ఎన్నో పదవులను అనుభవించారని తెలియజేశారు. గతంలో రెండు పర్యాయా లుగా అసెంబ్లీ టికెట్ ఆశించి చివరి క్షణంలో చేజారిన విషయం అందరికి తెలిసిన విషయమన్నారు.ఈ ఏడాదిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ బరిలో నిలవడం ఖాయమని అందుకు అధిష్టానం సైతం గతంలో నుండి సానుకూలత చూపినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్, మహబూబ్ నగర్ జిల్లా ఓబిసి అధ్యక్షులు బాలచందర్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర ఆయా మండలాల నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్సు కు విశేష స్పందన



**– జిల్లా రవాణా శాఖ మెంబర్ పంతం కృష్ణ**

ఆలేరు, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు విశేష స్పందన లభిస్తున్నదని జిల్లా రవాణా శాఖ మెంబర్ పంతం కృష్ణ అన్నారు. సోమవారం ఆలేరులో పలువురికి సాట్ లెర్నింగ్ లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు చేపట్టిన వినూత్న కార్యాన్ని మేధావులు, ప్రజలు అభినందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ జల్లి నరసింహులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి



ఆలేరు, ఆగష్టు 21(తీన్మార్ న్యూస్): నాగుల పంచమి పురస్కరించుకొని సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు నాగదేవతల ఆలయాలకు వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అనూష. అంబికా, సంధ్య, హేమలత, కళ్యాణి, అర్చన, అనసూర్య, చంద్రకళ, అందాలు, రేవతి, సుజాత, తదితరులు ఉన్నారు.

## ఎఎన్ డిజిటల్ అడ్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దండెం రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 21(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, నర్సింగ్ యాదవ్ ఆహ్వానం మేరకు అబ్దుల్లాపూర్ మెట్ ఎక్స్ రోడ్డులో శివ గార్డెన్స్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎఎన్ డిజిటల్ అడ్స్ (ఫ్లెక్స్ వినైల్ ప్రింటింగ్) షాప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి పాల్గొన్నారు. వారి వ్యాపారం అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నర్సింగ్ యాదవ్, బొడుసు రాఘవేందర్,బొడుసు శ్రీశైలం, కిష్టయ్య, శంకరయ్య, నాగరాజు, రవీందర్, గోపి శంకర్, తోరుపునురి శ్రీశైలం, బొడుసు సాయి యాదవ్, సౌండ్ శ్రీను, శ్రీశైలం, యంజాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ కార్డు ఈకేవైసి నమోదు చేసుకోవాలి

**– కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు వంశీ రెడ్డి**



ఆలేరు, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆరోగ్య శ్రీ డిజిటల్ కార్డు పంపిణీ లో భాగంగా ఈకేవైసి నమోదు ప్రారంభమయింది. ఈ సందర్భంగా సోమవారం ఆలేరులో ప్రజలకు అందుబాటులో ఉండి కామన్ సర్వీసు సెంటర్ నిర్వాహకులు పటేల్ వంశీ రెడ్డి డిజిటల్ కార్డు ప్రక్రియ ను కొలనుపాకలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదార్ కార్డు, రేషన్ కార్డు, ఆదార్ కార్డు లో ఉన్న సెల్ ఫోన్ తీసుకుని తమ ఆన్ లైన్ సెంటర్ కు రావాలని కోరారు. 5 లక్షల ఉచిత వైద్య సదుపాయాల కొరకు ప్రతి ఒక్కరికి డిజిటల్ కార్డు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ను సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఇటీవల ఆరోగ్య శ్రీ బోర్డు సమావేశం లో వైద్య శాఖ మంత్రి హరీశ్ రావు వెల్లడించారని సూచించారు.

## కార్పొరేట్‌క్ దీటుగా కదిలి బడి

దిలావర్‌పూర్: ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు స్కూళ్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. ఈ క్రమంలో దిలావర్‌పూర్ మండలం గుట్టల మీది గ్రామమైన మాడెగాం అనుబంధ పంచాయతీ కదిలి ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ స్కూల్‌స్థాయిలో తీర్చిదిద్దారు. ఇందుకు పంచాయతీ నిధు లు రూ.3.75లక్షలు వెచ్చించారు. కార్యదర్శి సునీల్‌కుమార్ కలిసి ఈ బడి కార్పొరేట్ స్కూల్‌ను తలపించేలా తీర్చిదిద్దారు. విద్యార్థులను ఆకట్టుకునేలా బడి గోడలపై అందమైన బొమ్మలు వేయించారు. మా బడి కార్యక్రమం ద్వారా వచ్చే పాఠాలు వీక్షించేందుకు టీవీ ఏర్పాటు చేశారు. విద్యార్థుల రికార్డులను భద్రపరిచేందుకు పాఠశాలలో పని చేస్తున్న ఓ ఉపాధ్యాయురాలు రూ.10 వేలతో బీరువా తెచ్చారు.

# అడ్డూ అదుపూ లేకుండా యథేచ్ఛగా చెట్ల నరికివేత

**- చీడేడ్ రంగాపూర్ రోడ్డుకి ఇరువైపుల చెట్ల నరికివేత**

**- సమాచారం ఉన్నా పట్టించుకొని అధికారులు**





మంచాల, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలంలోని చీడేడ్ రంగాపూర్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న విలువైన పెద్ద పెద్ద చెట్లను నరికి వేయించి అక్రమంగా తరలిస్తున్నారు. విషయం అధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒక పక్క హరితహారం పేరు తో కోట్లు ఖర్చు పెట్టి మొక్కలు నాటితే అవి పెరిగి మానులు కాకముందే కళ్ళ ముందే నరికి విక్రయించుకుంటూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం హరితహారం ద్వారా మొక్కలు నాటి పెంచేందుకు కృషిచేస్తుంటే క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారుతోంది.

అక్రమ వ్యాపారులు పెద్ద పెద్ద వృక్షాలను విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా నరికేస్తూ తరలిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా రాగి, వేప, మర్రి చెట్టు లాంటి బారి వృక్షాలను నరికేస్తు అడవి సంపదను నాశనం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యము, సహకారం పుష్కలంగా ఉండడంతో అక్రమార్కులు విచ్చల విడిగా రెచ్చిపోతున్నారు. అక్కడక్కడ రైతులకి డబ్బుల ఆశ చూపించి వారి వద్ద నుండి పంట పొల్లలో ఉన్న చెట్లను సైతం వదలడం లేదు. పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ అని అధికారులు, నాయకులు సమావేశాల్లో ప్రగల్బాలు పలుకుతున్నారని, కానీ ఆచరణలో పాటించడం లేదని అన్న విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. చెట్లను యధేచ్ఛగా నరకకుండా రైతులకు అవగాహన కల్పించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని మండల వాసులు కోరుతున్నారు.

# వడ్డెర సంఘాల అభివృద్ధికి కృషి చేస్తాను

**- నూతన సంఘం అధ్యక్షులు వడ్డె కృష్ణ**

**- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**



దేవరకద్ర ప్రతినిధి, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులుగా మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన వడ్డె కృష్ణ నియమితులయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఎంపిక చేసి నియామకపత్రాన్ని అందించారని వడ్డె కృష్ణ తెలిపారు.

ఈ సంధర్బంగా మదనాపురం మండలంలోని కాంగ్రెస్ నాయకులతో పాటు ఆయా పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు ఆదివారం నాడు ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డె కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటి ఎంతో నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వడ్డెర సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో నాయకులు సత్యశీల రెడ్డి, వేమన్న, నాగన్న, విజయ్, గట్టన్న, రాములు, శ్రీనివాసులు, వడ్డెర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద తాండ్ర పాడ్ లో టిబి సర్వేలు

**- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్**





రాజోలి, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని పెద్ద తాండ్ర పాడ్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి టిబి సర్వేలు చేశామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ఇంటింటికీ తిరిగి టిబి సర్వేలు చేశామని చెప్పారు.

గత రెండు వారాలుగా దగ్గు, ఆయాసం, బరువు తగ్గడం, జ్వరము, తలనొప్పి, ఆకలి మందగించటం దగ్గినప్పుడు గళ్ళ పడటం తదితర లక్షణాలు ఉన్న వారు వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆయన అన్నారు. అలాంటి టిబి లక్షణాలు ఉన్న వారు తమ సిబ్బంది కి చెప్పాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన అన్నారు. అనుమానిత వ్యక్తుల యొక్క వివరాలు నమోదు చేసి వారికి గళ్ళ డబ్బాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఏఎన్ఎమ్ లు ఆశా వర్కర్లు అందరూ కలిసి ప్లాన్ ప్రకారం పకడ్బందిగా ప్రతి ఇంటికి వెళ్ళి వివరాలు సేకరించాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, హెల్త్ అసిస్టంట్ రంజిత్ కుమార్, ఆశా వర్కర్లు సునందమ్మ, నిర్మల, రాజేశ్వరి, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్మెట్ లో కనిపించని రెవెన్యూ అధికారులు

## అవస్థలు పడుతున్న సంక్షేమ పథకాల అర్జీదారులు

**- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షులు గ్యార మల్లేష్**




ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం లో నూతనంగా నిర్మించిన తహాశిల్దార్ కార్యాలయం లో రెవెన్యూ అధికారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షులు గ్యార మల్లేష్ అన్నారు. ఈ సందర్బంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి అంగు ఆర్బాటాలతో నిర్మించిన తహాశిల్దార్ కార్యాలయాల్లో గత వారం రోజులుగా రెవెన్యూ అధికారులు కనిపించక పేద ప్రజలు ప్రభుత్వ పథకాల అర్జిధారులు, ఇబ్బందులు పడుతు, నిరాశతో వెనుదిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్షన్ లు వస్తేనే కేసీఆర్ కి పథకాలు గుర్తుకు వస్తాయా స్థానిక అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయంలో గత వారం రోజులుగా చూద్దామన్నా రెవెన్యూ అధికారులు కన్పించడం లేదు అన్నారు. రెవెన్యూ వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం, ధరణి పేరుతో రైతులను ఆగం చేసి, వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి, వీఆర్ఏ లను పర్మినెంట్ పేరుతో గ్రామాల్లో ప్రభుత్వ భూములను బిఆర్ఎస్ నాయకులకు యధేచ్ఛగా కబ్జా చేసుకునేందుకు వీలు ను కలిపించింది అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోనే కేసీఆర్ కి పథకాలు గుర్తుకు వస్తాయి.

బీసీ బంధు అని,మైనారిటీ బంధు అని, గృహ లక్ష్మి అని పథకాలు పెట్టీ వాటికి షరతులుగా క్యాస్ట్ ఇన్ కామ్ సర్టిఫికెట్ లు తప్పని సరి అని రూల్ పెట్టీ ప్రజలను తహాశీల్దార్ కార్యాలయానికి పరుగులు పెట్టించి పేద మధ్య తరగతి ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, క్యాస్ట్, ఇన్ కామ్, గృహా లక్ష్మి వంటి పదకాలకు తహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న అక్కడ సరైన సిబ్బంది ఎమ్మార్వో, ఆర్ఐ, వీఆర్ఏ లు లేక గృహ లక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు ఏమో గానీ గత వారం రోజులుగా పేద మధ్య తరగతి ప్రజలు ఆటో కిరాయిలకే సగం డబ్బులు అయిపోతున్నాయి అని బాధతో ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చిన వాళ్ళు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే అధికారులను నియమించాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. లేనిచో బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో రేపటి నుండి అసెంబ్లి వ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి చిత్రం కృష్ణ, బంగారి మైసయ్య, చెంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఉప్పరిగూడెం గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు రాత్రి నిర్వహించిన పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

ఆహ్వానించిన ఉప్పరిగూడ యువసేన యూత్ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో కమలాకర్ రెడ్డి, మనోజ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రజనీకాంత్ యాదవ్, శివ యాదవ్, శ్రీశైలం, శివ, విశాల్, విక్రమ్ చందు, బన్నీ, ఉదయ్, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- మాట్లాడుతున్న ఎంఎల్సీ తేజస్విని గౌడ**




దేవరకద్ర ప్రతినిధి, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని కర్ణాటక ఎంఎల్సీ తేజస్విని గౌడ అన్నారు. వనపర్తి మదనాపురం మండలం,

దంతనూర్ గ్రామ ఫంక్షన్ హాల్లో సోమవారం నాడు బిజెపి ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందిస్తుంటే రాష్ట్రం మాత్రం ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ప్రతి నాయకుడు బిజెపి నెరవేరుస్తున్న హామీలను ప్రజలకు తెలిపి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుదర్శన్ రెడ్డి, ఎగ్గని నరసింహులు, బాలమనెమ్మ, జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, యూత్ అధ్యక్షులు బిట్లి రాజశేఖర్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన టీజేయు

## రాష్ట్ర అధ్యక్షులు కప్పరా ప్రసాద్ రావు



సంగారెడ్డి జిల్లా, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): పటాన్ చెరువు నియోజకవర్గం లొని భానూర్ లో ఐఎఫ్ డ్బ్ల్యు జే జాతీయ ఉపాధ్యక్షులు పెద్దపురం నరసింహ అన్న పెద్దపురం మాణిక్యం నూతన గృహప్రవేశా నికి హాజరైన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ టిజేయూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యస్, భువనగిరి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, ఆలేరు పట్టణ అధ్యక్షులు ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బీజేపీ విజయం అనివార్యం

**- ఎమ్మెల్సీ డా.తేజస్విని గౌడ**

**- దేవరకద్ర బీజేపీ నాయకులందరూ సమన్వయంతో పనిచేద్దాం**

**- దేవరకద్ర బాలన్న బీజేపీ రాష్ట్ర నాయకులు**




దేవరకద్ర ప్రతినిధి, ఆగస్టు 21(తీన్మార్ న్యూస్): దేవరకద్ర నియోజకవర్గం, మదనపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస యోజన సమావేశం వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా కర్ణాటక ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో తేజస్విని గౌడ బీజేపీ నాయకులను మరియు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతు తెలంగాణలో వచ్చే శాసన సభ ఎన్నికలలో బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలవడం తథ్యం అని తెలుపుతూ ఈ దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. సమావేశాన్ని ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం నందు ఈ ఎన్నికలలో బీజేపీ గెలుపుకోసం బూత్ స్తాయి కార్యకర్త నుండి రాష్ట్ర స్తాయి నాయకుల వరకు అందరం సమిష్టిగా మరియు సమన్వయంతో పనిచేద్దాం అని తెలుపుతూ ఈ గెలుపుకు మీతోపాటు అన్నివిధాలుగా తొడ్పటానికి సిద్దంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, ఎగ్గని నర్సింలు, బాలమనెమ్మ, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంబిరాజు, కొత్తకోట పట్టణ బీజేపీ ఫ్లోర్ లీడర్ భరత్ భూషణ్, మదనపురం మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, బి.జే.వై.యం అధ్యక్షులు రాజశేఖర్, ఫుల్ టైమర్ ప్రశాంత్ రెడ్డి మరియు బీజేపీ పదాధికారులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కౌకుంట్ల మండల వాస్తవ్యులు పాపిగాని పద్మ కిష్టన్న ఎంపీటీసీ ఆహ్వానం మేరకు నేడు దేవరకద్ర నందు జరిగిన వారి కుమారుడు వివాహ విందు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న గారు హాజరయ్యారు. ఈ శుభ సందర్భంలో నూతన వధూవరులు మౌనిక చరణ్ తేజ శుభాకాంక్షలు తెలిపి వారి వైవాహిక జీవితం కలకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొల్ల ఆంజనేయులు, రవి సాగర్, డాక్టర్ సతీష్, వెంకటేష్, కృష్ణ సాగర్, యాదవ సాగర్, విజయకుమార్, కుమార్, రవి సాగర్, శంకర్, తిరుమలేష్, నరేందర్ గౌడ్, బుచ్చిబాబు, కే రాజగౌడ్, నటరాజ్, కే సుదర్శన్, రమేష్ సాగర్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడప కాంగ్రెస్....

# ప్రచారం ప్రారంభం

**- స్థానిక రహదారి బంగ్లా లో విలేకరుల సమావేశం**

**- ప్రజలకి న్యాయం జరిగే పరిస్థితి లేదు**

**- వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు**

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్**



నకిరేకల్ ప్రతినిధి, ఆగష్టు 21(తీన్మార్ న్యూస్): గడప గడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని ఈ రోజు రామన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ ప్రారంబించారు. ముందుగా నియోజక వర్గంలోని రామన్నపేట మండల కేంద్రంలో గల విశ్రాంతి భవనం లో జరిగిన విలేకరుల సమావేశం లో ప్రసన్న రాజ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఖమ్మం సభలో చెప్పిన కేసిఆర్ హఠావో....తెలంగాణ బచావో అనే నినాదం పిలుపునిచ్చారని అన్నారు. తొమ్మిదిన్నర ఎండ్ల పాలన కాలంలో నీళ్ళు, నిధులు, నియామకాలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని అన్నారు. ఇప్పటి వరకు ప్రతి పూటిన పసి పిల్లల నుండి అందరికీ ఐదు లక్షల అప్పు నెత్తిమీద భారం పడుతుందని అన్నారు. ప్రస్తుతం రాజకీయ వ్యవస్థ కమిషన్ ల కుంపటిగా మారిందని, ధరణి పేరుతో దగ చేస్తున్నారని, ధరణి రాక ముందు రైతు బంధు వచ్చినదని, ధరణి తీసేస్తే ఎలా పోతుందని ప్రశ్నించారు. కబ్జా కాలంలో పేరు లేకుండా చేసి, అన్యాయం చేస్తున్నారని, పంచి పట్టాలు ఇచ్చిన భూములు మరల పట్టాలు రద్దు చేస్తున్నరని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె రద్దు చేసిన భూములు తిరిగి అప్పగించే ఆలోచనలో ఉన్నాదని, ధరణి లో మార్పులు తీసుకువచ్చి ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బీసీ బందు విషయానికి వస్థే పట్టని ఊరికి 10మందిక్ వచ్చే పరిస్థితి లేదని, బీసీ బంధు వల్ల బీసీ లకి న్యాయం జరగడం లేదని, గృహలక్ష్మి విషయంలో లబ్దిదారులు దరఖాస్తు విషయంలో ఎటువంటి సహాయ సహకారాలు అందించకుండా తక్కువ సమయం ఇవ్వడం వల్ల తెలియని వారి దరఖాస్తు చేసుకునే పరిస్థితి లేదని మండిపడ్డారు. అదే వైన్ షాప్‌ల టెండర్ కోసం 20రోజుల గడువు ఇచ్చి ప్రోత్సహించ రని, ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం లో కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నోముల మారయ్య, నాయకులు గురుకు శివ, గొర్ల యాదయ్య, గాదె సైదులు, గాదె నవీన్, మహిళలు తదితరులు, పాల్గొన్నారు.



# ప్రజా రవాణా లో మొబైల్ ఫోన్ ద్వారా సమాచారం



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 21(తీన్మార్ న్యూస్): జిల్లా సమస్త ప్రయాణికులకు తెలియ జేయునది ఏమనగా ప్రజా రవాణాలో సరికొత్త అడుగులు పడ్డాయని ప్రయాణికులకు ఆర్టీసీ మరింత చేరువ చేసేందుకు కొత్త గమ్యం యాప్ రూపొందించారు.

ఆర్టీసీ బస్సుల వేళలు బస్సు ప్రయాణిస్తున్న చోటును సులభంగా గుర్తించడానికి ఆస్కారం ఉంటుంది. ప్రయాణికులు నిలుచున్న స్థలంలో యాప్ ను ఆన్ చేసి తన గమ్య స్థానాన్ని టైప్ చేస్తే ఆ రూట్ లో వస్తున్న బస్సుల వివరాలు ఎంత సమయం వరకు వస్తుందన్న విషయం తెలుస్తుంది. ప్రయాణికులు ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవడంతో పాటు మీ కుటుంబ సభ్యులకు మరియు ప్రయాణికులకు ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ డౌన్లోడ్ చేసుకునే విధంగా కోస్గి / నారాయణ పేట డిపో అధికారులు ప్రయాణం చేస్తూ, ప్రోత్సహిస్తున్నారు.. https://play.google.com/store/apps/details?id=com.tsrtc

# 2023-24 వార్షిక ప్రణాళిక ఖరారు

ఆదిలాబాద్ :2023-24 సంవత్సరానికి సంబంధించి రుణ పరిమితిని(స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) జిల్లాలోని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం బ్యాంకులు పంటల వారీగా ఇచ్చే రుణాలకు, సాగుకు అయ్యే పెట్టుబడికి పొంతన లేదని రైతులు అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 17.26 లక్షల ఎకరాల్లో 5.79 లక్షల మంది రైతులు పంటలు సాగు చేస్తున్నారు. వీరిలో 3.48 లక్షల మంది రైతులు మాత్రమే బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని పంటలు పండిస్తున్నారు. గతంతో పోలిస్తే జిల్లాలో సాగు విస్తీర్ణం ఏటా పెరుగుతోంది. ప్రతి రైతుకు రైతు బంధు కింద ప్రభుత్వం ఎకరానికి రూ.5 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తున్నా... బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడంతోపాటు ప్రైవేట్‌గా రైతులు అప్పులు చేయాల్సి వస్తోంది. రుణ పరిమితి ఆధారంగా బ్యాంకులు వార్షిక రుణ ప్రణాళిక ఖరారు చేస్తున్నా.. ఆ మేరకు రుణాలు ఇవ్వడం లేదు. రుణ పరిమితి ఖరారు కావడంతో బ్యాంకుల వారీగా రుణ ప్రణాళికను రూపొందించడంలో అధికారులు నిమగ్నమయ్యారు. ఉమ్మడి జిల్లాలో 11 లక్షల ఎకరాలకుపైగా పత్తి సాగవుతుంది. ఇతర పంటలతో పోలిస్తే పత్తి రైతులకు రుణం ఎక్కువగా ఉంటుంది. గతేడాదితో పోలిస్తే ఎకరాకు రూ.5 వేలు పెంచి రూ.45 వేల లోపు రుణం ఇవ్వాలని నిర్ణయించారు. వర్షధారంగా సాగు చేసే రైతులకు రూ.42 వేలు ఇవ్వనున్నారు. విత్తనాలు, ఎరువులు, కూలీల ధరలు పెరగడంతో రూ.55 వేలకు పైగా ఖర్చు అవుతుందని రైతులు అంటున్నారు. తర్వాత ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే వరికి రూ.45 వేలు నిర్ణయించగా, సోయాకు ఎకరాకు రూ.28 వేలు లోపు ఇవ్వాలని ఖరారు చేశారు. పంటల సాగుతోపాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు మంజూరు చేసే రుణపరిమితి చాలా తక్కువగా ఉంది. పాడి పశువులు కొనుగోలు చేసి డెయిరీ పెట్టుకోవాలనుకునే




రైతులకు ఒక గేదె కొనుగోలుకు కేవలం రూ.27 వేల లోపు ఇవ్వాలని ఖరారు చేశారు. గొర్రెలు, మేకల కొనుగోలుకు ప్రోత్సాహం లేదు. చేపల ఫాం పెట్టుకోవడానికి హెక్టారుకు రూ.4 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. కూరగాయలు సాగు చేసే రైతులకు టమాటాకు రూ.55 వేలు ఇవ్వాలని పేర్కొనగా, ఇతర కూరగాయలకు రుణ పరిమితి రూ.45వేల లోపు ఉంది. పండ్ల తోటలు సాగు చేసే రైతులకు రూ.75 వేల లోపు ఉండగా, పూల సాగుకు రూ.45 వేల లోపు ఉంది. జిల్లాలో గత రెండేళ్లుగా సాగు అవుతున్న ఆయిల్‌పామ్ తోటలకు గత ఏడాది ఎంత కేటాయించారో అంతే మొత్తాన్ని ఎకరాకు రూ.42 వేల లోపు ఇవ్వాలని నిర్ణయించారు. జిల్లా సాంకేతిక కమిటీ సమావేశంలో జిల్లాలో సాగు పరిస్థితులు, పెట్టుబడులు తదితర వాటిని పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలు పంపడంతో కొద్ది చేర్పులు, మార్పులతో రాష్ట్ర కమిటీ ఆమోదం తెలిపిందని.. పంటల వారీగా రుణ పరిమితి ఉత్తర్వులను జారీ చేసిందని డీసీసీబీ సీఈఓ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# జోరుగా సారా విక్రయాలు



మార్కాపురం : నల్లమల అడవి మధ్యలో ఉన్న గిరిజన తాండాలు, సమీప గ్రామాల్లో నాటు సారా తయారీ జోరుగా సాగుతోంది. సెబ్ అధికారులు నిరంతర పర్యవేక్షణతో దాడులు చేస్తున్నప్పటికీ అక్ర మార్కులు తమ పంథాను కొనసాగిస్తూనే ఉన్నారు. మార్కాపురం డివిజన్‌లో నల్లమల అటవీ ప్రాంతం లోని గిరిజన తాండాలే నాటుసారా ఉత్పత్తి కేంద్రాలు. ఎక్కువగా పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం, దోర్నాల, అర్ధవీడు మండలాలలోని తాండాలలో నాటుసారా ఎక్కువగా తయారవుతుంది. కొందరు దీన్నే వృత్తిగా మార్చుకున్నారు. ప్రస్తుతం గ్రామాలలో నాయకులు తమ రాజకీయ అవసరాలను తీర్చుకోవడానికి గిరిజనులకు నాటుసారా తయారీకి అవసరమైన వస్తువులను సరఫరా చేసి తయారు చేయిస్తున్నారు. తెల్లతుమ్మచెక్క, నల్లబెల్లం మిశ్రమాన్ని మరికొన్ని పండ్లు, ఇతర సుగంధద్రవ్యాలు డమ్ములో కలిపి ముదుంగా మగ్గబెడతారు. దానిని 10 రోజులు అలానే ఉంచుతారు. తర్వాత బెల్లం ఊటను కుండలో పోసి కింద మంట పెడతారు. కుండపై నుంచి వచ్చే ఆవిరి ఒక గొట్టం ద్వారా బయటకు వచ్చేలా ఏర్పాటు చేస్తారు. అలా వచ్చిన ఆవిరిని తిరిగి చల్లబరచడం ద్వారా నాటుసారా తయారవుతంది. ఇలా ఒక లీటరు నాటుసారా తయారు చేయడానికి సుమారు రూ.500 వరకూ ఖర్చవుతుంది. ఇంత జరుగుతున్నా, సెబ్ అధికారులు ఇన్ని దాడు లు చేస్తున్నా అక్రమార్కులు తమ వైఖరి మార్చు కోవడం లేదు. అధికారుల కళ్లు కప్పి మరోప్రాంతంలో నాటుసారా తయారీని మళ్లీ ప్రారంభిస్తున్నారు. సెబ్ అధికారులు సారా తయారీ కేంద్రాలపై దాడుల చేసి వాటిని ధ్వంసం చేస్తున్నారేకానీ, అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ మళ్లీ చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నల్లమల అటవీ ప్రాంతంలో తయారైన నాటుసారా వివిధ మార్గాల ద్వారా మార్కాపురం పట్టణ శివారు కాలనీలోకి చేరుతోంది. ద్విచక్ర వాహనాలు, పాల వాహనాలు, అంబులెన్సులు ఎవరికి వీలున్న పద్ధతితో వారు తీసుకువస్తున్నారు. ఒక క్వార్టర్ బాటిల్ నాటు సారాను రూ.100 లకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో లభించే వైస్ జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన బ్రాండ్ల కంటే నాటుసారా వైపే రోజువారీ కూలీలు మొగ్గు చూపుతున్నారు.

# పుచ్చ రైతు కుదేలు..!

ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట రైతు కళ్లముందే నాశనమైతే ఆ బాధ ఎలా ఉంటుందో మాటల్లో చెప్పలేం..ప్రస్తుతం పుచ్చ పంట వేసిన రైతుల గోడు ఇలాంటిదే.. తొలుత పాదులు పచ్చగా పెరగడంతో మంచి లాభాలు వస్తాయని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. కాయ దశలో తెగుళ్లు దాడి చేశాయి. పోనీ మిగిలిన పంటనైనా దక్కించుకుందామనుకున్న తరుణంలో అకాల వర్షాలు నిలువునా ముంచాయి. వారం రోజులుగా పడుతున్న వానలకు పుచ్చకాయలు కుళ్లిపోవడంతో దిక్కుతోచని స్థితిలో పంటను పొలాల్లోనే వదిలేయాల్సిన దుస్థితి నెలకొంది.శ్రీకాకుళం డివిజన్ పరిధిలో లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల, జి.సిగడాం, శ్రీకాకుళం మండలాల్లో దాదాపు 750 ఎకరాల్లో పుచ్చ పంట సాగు చేశారు. వేసవిలో మంచి గిరాకీ ఉన్న పంట కావడంతో జిల్లాలో రైతులు సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఏటా ఈ విస్తీర్ణం పెరుగుతూ వస్తోంది. స్థానిక అవసరాలతో పాటు ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. పంట వేసినప్పటి నుంచి బాగానే ఉన్నా, కాయ దశకు వచ్చేసరికి దెబ్బతినడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. నష్టపోయిన వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. ఉద్యాన, వ్యవసాయశాఖ అధికారులు గాని దెబ్బతిన్న పంట పరిశీలనకు రాలేదని, వారి జాడే లేదని వాపోతున్నారు. నాకున్న పొలంలో 8 ఎకరాల్లో పుచ్చ పంట సాగు చేయగా 4 ఎకరాల్లో పూర్తిగా దెబ్బతింది. తెగుళ్లు సోకి కాయ కుళ్లిపోవడంతో నివారణకు మందులు పిచికారీ చేశాం. కొంతమేరకు పంట బాగుందనుకున్న సమయానికి అకాల వర్షాలతో ఉన్న కాయలు కాస్త కుళ్లిపోయాయి. దీంతో పొలంలోనే వదిలేశాం. వ్యాపారులు పొలం వద్దకు వచ్చి కాయలు బాగాలేవని చెప్పి వెళ్లిపోతున్నారు. ప్రస్తుతం పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంది. ఎకరా పొలంలో పుచ్చ పంట సాగు చేయాలంటే సుమారు



రూ.70 వేల వరకు పెట్టుబడి అవసరం. దుక్కులు, ఎరువులు, విత్తనం, మల్చింగ్ షీట్లు, కలుపు నివారణ మందులు, కూలీలు వంటి వాటితో కలిపి పంట చేతికి వచ్చేంతవరకు పెట్టుబడి అవుతుంది. పంట వేసినప్పటి నుంచి అన్నీ అనుకూలిస్తే రైతుకు పండగే. ఎకరాకు 20 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం ధర టన్నుకు రూ.10 వేలు పలుకుతోంది. మద్దతు ధర బాగున్నా, కాయలు దెబ్బతినడంతో పెట్టుబడి రాని దుస్థితి. చేతికొచ్చే సమయంలో తెగుళ్లు, వర్షాల వల్ల పంట నాశనమైందని రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు. పుచ్చకాయ మొక్కలు వర్షం ప్రభావంతో ప్రస్తుతం రంగుమారుతున్నాయి. తర్వాత వాడిపోవడంతో మొక్కలు చచ్చిపోతున్నాయి. ఇప్పటివరకు రూ.60 వేల వరకు మదుపు పెట్టాం. పంటను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయి. అకాల వర్షాలకు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను గుర్తిస్తున్నాం. శ్రీకాకుళం డివిజన్ పరిధిలో వర్షాలకు పుచ్చ పంట అంతగా దెబ్బతినలేదు. అంతకుముందు తెగుళ్లు సోకిన విషయం తెలిసిందే. నివారణకు సంబంధించి రసాయన మందులు పిచికారీ చేయాలని రైతులకు సూచించాం.

# మినీ బ్యాంకులుగా.. రేషన్ దుకాణాలు!

నిర్మల్:ఇచ్చేవి సరిపోవడం లేదు.. కనీస వేతనాలు చెల్లించాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలి..' ఇలాంటి డిమాండ్లతో రేషన్ డీలర్లు తరచూ ఆందోళనలు చేపడుతూనే ఉంటారు. వీటికి పూర్తిస్థాయిలో కాకపోయినా ఎంతోకొంత ఆదాయమార్గం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగానే రేషన్ దుకాణాలను మినీ బ్యాంకులుగా మార్చాలని నిర్ణయించారు. ఆ దిశగా కసరత్తు మొదలెట్టారు. తపాలా శాఖ వారి ఐపీపీబీ (ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు) సహకారంతో రేషన్ దుకాణాల్లో పౌర సేవలను విస్తరించాలని నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో మినహాయిస్తే.. బ్యాంకింగ్ సేవలు అంతగా అందుబాటులో లేని గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఉపయోగపడుతుంది. వినియోగదారులు తమ విద్యుత్తు, నల్ల, ఫోన్ తదితర బిల్లులను ఇక్కడ్నుంచే చెల్లించవచ్చు. నగదు, డిజిటల్ లావాదేవీలు కొనసాగించవచ్చు. దీనివల్ల ప్రజలకు బ్యాంకింగ్, డిజిటల్ సేవలు మరింత సులభంగా, సౌకర్యవంతంగా మారతాయి. 0-10 సంవత్సరాల్లోపు వారికి ఇక్కడ నుంచే ఆధార్ కార్డు జారీ చేయొచ్చు. ఉపాధిహామీ కూలీ డబ్బులు, ఆసరా పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉంటుంది. రేషన్ డీలర్ల చరవాణిలో స్మార్ట్‌ఫోన్‌లో ఐపీపీబీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ప్రత్యేకంగా డిజిటల్ ఖాతా తెరవాలి. దీనిద్వారా రూ.10 వేల వరకు నగదు, డిజిటల్ లావాదేవీలు నిర్వహించొచ్చు. స్మార్ట్‌ఫోన్, అంతర్జాల వినియోగంపై అవగాహన ఉన్నవారికే ఇందులో అవకాశం కల్పించనున్నారు. ఇందుకోసం మండలాల వారీగా డీలర్లకు ముందస్తు అవగాహన కల్పిస్తారు. ఆపై ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తులు పరిశీలించి, అనుమతి పొందిన వారికి ఎలాంటి డిపాజిట్ లేకుండానే ప్రతినిధిగా నియమించనున్నారు. ఆ తర్వాత వచ్చే వారికి రూ.5 వేలు డిపాజిట్‌గా స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. వీరిని బ్యాంకు మిత్రగా



పేర్కొనే అవకాశముంది. లావాదేవీలు విస్తరిస్తే తదనుగుణంగా డీలర్లకు కమీషన్ విధానంలో అదనపు ఆదాయం సమకూరనుంది. ప్రతి లావాదేవీకి రూ.4 చొప్పున, నెలలో రూ.5 లక్షలు దాటితే మరో రూ.11 చొప్పున చెల్లించనున్నారు. ప్రతి నెలా పక్షం రోజులపాటు రేషన్ సరకులు పంపిణీ జరుగుతుంది. ఆ తర్వాత డీలర్లు ఖాళీగానే ఉంటారు. ఈ సమయాన్ని డిజిటల్ లావాదేవీలకు వినియోగించడం వల్ల సమయం కలిసొస్తుంది. ఆదాయమూ సమకూరుతుంది. మారుమూల ప్రాంతాలు, గ్రామాల్లో ఉన్నవారు బ్యాంకింగ్ సేవల కోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరమూ ఉండదు. ఆసక్తి ఉన్న డీలర్లు తమ ఆధార్, పాన్‌కార్డు, నివాసం, ఆదాయ ధ్రువపత్రాలతోపాటు ఎలాంటి నేర చరిత్ర లేదని రూఢీ చేసేలా పోలీసు శాఖ నుంచి ఎన్ఓసీ పొందాలి. వీటన్నింటి ఆధారంగా మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించాలి. వాటిని పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు అనుమతి జారీచేస్తారు. ఇప్పటికే పలువురు డీలర్లు దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించారు.

# పోలవరం మొదటి దశ ఎత్తు 41.15 మీటర్లే



న్యూఢిల్లీ బ్యూరో :పోలవరం ప్రాజెక్టు తొలి దశ నిర్మాణం 41.15 మీటర్ల ఎత్తు వరకేనని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ దశకు సంబంధించిన పరిహార చెల్లింపు, సహాయం, పునరావాస కల్పన ఇప్పటికీ పూర్తి కాలేదని పేర్కొంది. లోక్‌సభలో వైసిపి ఎంపీ భీశెట్టి సత్యవతి గురువారం నాడు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు మొదటి దశ సహాయం, పునరావాసం ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ పూర్తి కాలేదని ఆయన పేర్కొన్నారు. పోలవరం కింద మొత్తం 1.06 లక్షల నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయని, తొలి దశ కిందకు 20,046 కుటుంబాలు వస్తాయని తెలిపారు. ఈ నెలాఖరు కల్లా మొదటి దశ కింద ఉన్న 20,046 కుటుంబాలకు పునరావాసం, పరిహారం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అయితే ఫిబ్రవరి నాటికి కేవలం 11,677 (55.74 శాతం) కుటుంబాలకే సహాయం, పునరావాసం కల్పించినట్లు ఆయన తెలిపారు. సహాయం, పునరావాసం జాప్యంపై సమయానుగుణంగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితుల్లో 18 ఏళ్లు నిండిన వారిని ప్రత్యేక కుటుంబాలుగా గుర్తించాలని పలువురు దరఖాస్తు చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. 2005 ఏప్రిల్ 8న ప్రాజెక్టు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ నాటికి 18 ఏళ్లు నిండిన వారే అందుకు అర్హులని ఆయన తెలిపారు. అయితే ప్రాథమిక నోటిఫికేషన్ తరువాత 18 ఏళ్లు నిండిన వారు ప్రత్యేక కుటుంబాల కింద అర్హులు కాబోరని పేర్కొన్నారు. దరఖాస్తుదారుల్లో అత్యధికులు వారే ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రివైజ్డ్ కాస్ట్ కమిటీ పోలవరం ప్రాజెక్టు కోసం 1,27,263 ఎకరాల భూమిని సేకరించాల్సిన అవసరం ఉందని నిర్ధారించిందని, అయితే 2023 ఫిబ్రవరి నాటికి 1,13,119 ఎకరాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ వివిధ దశల్లో ఉందని తెలిపారు. ప్రస్తుత పూర్తి షెడ్యూల్ ప్రకారం, మిగతా భూమిని 2023 డిసెంబర్ నాటికి స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.

# ఆసుపత్రుల్లో అమలు కాని భోజన మెనూ

భీమవరం: భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్న రోగులకు ఆహారాన్ని ఉదయం 12.30 నుంచి 1 గంట సమయంలో ఆసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే కొందరి బంధువులు ఇళ్ల నుంచి తీసుకొచ్చిన భోజనాన్ని రోగులకు వడ్డించారు. ప్రభుత్వం గుత్తేదారు ద్వారా అందించిన ఆహార పదార్థాలను పరిశీలిస్తే అన్నం, ఒక కూర, సాంబారు, పెరుగు ప్యాకెట్, అరటి పండు ఉన్నాయి. అరటిపండు, పెరుగు కొన్నిరోజులు ఉండవని, కూర, సాంబారుతో సరిపెడతారని పలువురు ఆరోపించారు. నిత్యం 25 నుంచి 30 మందికి ఆహారం అవసరమవుతుందని వైద్య అధికారులు చెప్పారు. గత కొన్నేళ్లుగా బిల్లులు రావడం లేదని గుత్తేదారు చెబుతున్నారు. సాధారణ రోగులకు రూ.39, ఆరోగ్యశ్రీలో ఉన్నవారికి రూ.80 చొప్పున చెల్లిస్తున్నారని, ఇప్పటి వరకు రూ.8 లక్షల వరకు బకాయిలు ఉన్నాయన్నారు. కొత్తవారికి అప్పగిస్తే పాత బకాయిలు వస్తాయో రావోననే భయంతోనే కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఒక్కో రోగికి రూ.100 వరకు చెల్లించేలా కొత్తగా ఉత్తర్వులు వచ్చాయని ఆసుపత్రి పర్యవేక్షకుడు ఎం.వీరాస్వామి చెప్పారు. టెండరు పిలిచామని, వాటిని జిల్లా సంయుక్త కలెక్టర్ సమక్షంలో గురువారమే పరిశీలించారని వెల్లడించారు. నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో మెనూకు మంగళం పాడారు. నిత్యం మధ్యాహ్నం 12 నుంచి 1 గంట లోపు అందించే



భోజనంలో అన్నంతోపాటు 150 గ్రాముల పప్పు, ఆకుకూర, 100 గ్రాముల కూరగాయల కూర, 150 మిల్లీలీటర్ల సాంబారు, 200 మిల్లీలీటర్ల మజ్జిగ, అరటిపండు అందించాల్సి ఉంది. గురువారం శనగల కూర, సాంబారు, పెరుగు, మాత్రమే ఇచ్చారు. ఉదయం అల్పాహారంతో కోడిగుడ్డు ఇచ్చారు. నిత్యం మెనూ పాటించకుండా ఇస్తున్నారని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు చెబుతున్నారు. ఇన్‌పేషెంట్లు 12 మంది ఉన్నారని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పాత మెనూనే అమలు చేస్తున్నారు. గురువారం సాధారణ రోగులకు తోటకూర పప్పు, బంగాళ దుంప వేపుడు, రసం, పెరుగు అందించారు. (

# నీటి పొదుపు, సంరక్షణ తప్పనిసరి

చిత్తూరు:ఎండలు మండిపోతున్నాయి.. భూగర్భజలాల మట్టం తగ్గి నగరంలో పలుచోట్ల బోర్లలో నీటి మట్టం పడిపోతోంది.. శాశ్వత నీటి పథకాలు లేని జిల్లా కేంద్రానికి ఎన్టీఆర్ జలాశయమే దిక్కు.. వరదలతో నిండే ఈ జలాశయం నుంచి ఆర్నెల్లకు వరకు నగరానికి నీటిని సరఫరా చేయాల్సిన పరిస్థితి.. ఇక ఈ ప్రాజెక్టులో నీరు ఖాళీ అయితే బిందెడు నీటికి నగర ప్రజలు అష్టకష్టాలు పడాల్సిన దుస్థితి మొదలవుతుంది. నివాస ప్రాంగణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని అందరూ మరిచారు. పాత కాలంలో ఉపయోగించే ఈ పద్ధతిలో భూమిలో నీరు ఎల్లప్పుడూ ఉండేది. నగరంలో 40వేలకు పైగా నివాసాలు ఉన్నాయి. ప్రతి ఇంట్లో ఒక ఇంకుడుగుంత నిర్మిస్తే



భవిష్యత్తులో నీటి సమస్య ఏర్పడదు. అతి తక్కువ ఖర్చుతో దీన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందుకు రూ.7వేల నుంచి రూ.8వేలు వెచ్చించాలి. తొలుత ఇంట్లో బోరు పక్కన మూడు అడుగుల గుంత తీయాలి. ఈ గుంతలో పట్టేలా సిమెంటుతో రింగులుగా తయారు చేసుకోవాలి. వాటిని ఈ గుంతలో దించాలి. రింగు రింగుకు మధ్య కాంక్రీటు, సిమెంటు మాత్రమే వినియోగిం చాలి. అనంతరం అలాగే విడిచిపెట్టి దీనిపై ఒక కప్పు పెట్టుకోవాలి. ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని ప్రత్యేక పైపు ద్వారా ఈ గుంతలోకి మళ్లించేలా ఏర్పాటు చేసుకోవాలి. నగరంలో వివిధ ప్రాంతాల్లో నగరపాలక, ప్రైవేటు శుద్ధీకరణ కేంద్రాలు(మినరల్ వాటర్ ప్లాంట్) వెలిశాయి. వీటి నుంచి నిత్యం లక్షల లీటర్ల నీరు వృథాగా మురుగునీటి కాలువల్లో విడిచిపెడుతు న్నారు. ప్రతి కేంద్రం వద్ద ఇంకుడుగుంతలు నిర్మిస్తే ఆ నీరు భవిష్యత్తులో ఉపయోగించుకునే వీలుం టుంది. ఆయా కేంద్రాల నిర్వాహకులు ఆలోచించి వృథానీరు వెళ్లే స్థలంలో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకుంటే భావితరాలకు నీరు అందించిన వారమవుతాం. నగరంలో 80 కిమీ వరకు పైప్‌లైన్ల ద్వారా నివాసాలు, పబ్లిక్ కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పాత పైప్‌లైన్లు విరిగి, తుప్పుపట్టి వాల్వ్‌ల వద్ద నీరు లీకవుతోంది. గంటల తరబడి ఇలా నీరు వృథాగా రోడ్లపై పోతోంది. దీన్ని స్థానికులు తమ కాలనీల్లో గుర్తించి నగరపాలక అధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలి.

# పెరుగుతున్న క్షయ రోగులు!

వరంగల్ :2025 నాటికి క్షయను దేశం నుంచి దూరం చేయాలన్న భారత ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవడానికి జిల్లాల క్షయ నిర్మూలన శాఖలు చర్యలు చేపడుతున్నా.. మరోపక్క చాప కింద నీరులా కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి గుర్తింపునకు ల్యాబ్‌టెక్నీషియన్లు తెమడ పరీక్షలు చేయడం ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తున్నారు. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో పరీక్ష చేయడానికి ఇబ్బంది కలిగితే వారు తెమడ పూతను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి దగ్గర ఉన్న వరంగల్, హనుమకొండ జిల్లాల క్షయ నిర్మూలన కేంద్రంలో సిబినట్ యంత్ర సాయంతో 48 గంటల్లో వ్యాధి నిర్ధరణ చేసి నివేదిక ఇస్తారు. ఇక్కడ వ్యాధి నిర్ధారణ కానప్పుడు(ఉదా: ఊపిరితిత్తుల్లో క్షయ) తెమడతోపాటు ఎక్స్‌రే పరీక్ష చేస్తారు. అందులోనూ నిర్ధారణ కాకపోతే ఎల్‌పీఏ, ఎంజీఐటీ, లిక్విడ్ కల్చర్ పరీక్షలను హైదరాబాద్ లో చేయిస్తున్నారు. ఈ వ్యాధిగ్రస్తులకు మంచి పోషకాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిక్షయ్ పోషణ్ యోజన కింద రోగులకు ప్రతి నెలా రూ.500 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తుండగా, వరంగల్ జిల్లాలో 882 మంది, హనుమకొండ జిల్లాలో 818 మంది రోగులు ప్రయోజనం పొందుతున్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో కేంద్ర ప్రభుత్వ క్షయ నిర్మూలన సంస్థ నిధులతో ఏర్పాటు చేసిన మైక్రో బ్యాక్టీరియల్ కల్చర్ డ్రగ్ రెసిస్టెన్స్ నిర్ధారణ కేంద్రం(ఐఆర్ఎల్ కల్చర్ డీఎస్‌సి ల్యాబు) ఇప్పటివరకు ప్రారంభించలేకపోయారు. ఇది ఉమ్మడి వరంగల్ జిల్లా




ప్రజలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. మూడేళ్లక్రితం పునాది వేయగా, గత సంవత్సరం నవంబరులో తెలంగాణ వైద్యసేవలు మౌలిక సదుపాయాల సంస్థ ల్యాబుకు అవసరమైన నిర్మాణాన్ని పూర్తిచేసింది. ల్యాబు యంత్రాలు వచ్చినా ఇప్పటికీ అమర్చకుండా బయటనే ఉంచారు. దీంతో ల్యాబు ఇప్పటికీ ప్రారంభించలేకపోయారు. ఈ ల్యాబు ప్రారంభమైతే రోగ నిర్ధారణ, చికిత్స సులభతరం కానుంది. ఇది ప్రారంభించకపోవడం వల్ల కొన్ని తెమడ పరీక్షలను హైదరాబాద్‌లోని ప్రభుత్వ నిర్ధారణ కేంద్రంలో చేయించాల్సి వస్తోంది. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలున్నట్లయితే దగ్గరలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుడ్ని సంప్రదిస్తే వ్యాధినిర్ధారణ పరీక్షలు చేసి చికిత్స అందిస్తారు. ప్రాథమిక దశలోనే గుర్తించి సక్రమంగా మందులు వాడితే వ్యాధి నుంచి త్వరగా బయటపడొచ్చు.

# భూసార పరీక్షలకు ఇదే అదును!



పాలకుర్తి, :భూముల్లోని పోషకాల సాంద్రత స్థాయి ఏమిటో.. పొలం, చెలకకు ఏఏ ఎరువులు ఎప్పుడెప్పుడు వాడాలో ముందే తెలిస్తే రైతులు తాము పండించిన పంటల నుంచి ఆదాయం పొందడం ఖాయం. ఇందుకోసం రైతులు సాగుకు ముందే భూముల్లోని మట్టికి తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రకృతి పరంగా పంటలకు అనుకూలమైన వాతావరణం లేకపోవడం, సరైన వర్షాలు పడకపోవడంతో మెట్ట ప్రాంతాల రైతులు ప్రతి ఏటా తీవ్రంగా నష్టపోతున్నారు. పంటల సాగుకు చేసిన అప్పులు తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థికంగా చితికిపోతున్నారు. రైతులకు పంటల సాగుపై ఉన్న శ్రద్ధ.. భూమిలోని పోషకాల స్థితిని తెలుసుకోవడంపై ఉండడం లేదు. దీంతో విరివిగా రసాయన ఎరువులను వాడటంతో భూమిలో పోషకాలు దెబ్బతిని ఆశించినస్థాయిలో దిగుబడి రావడం లేదు. నేల స్వభావం తెలియక అతిగా క్రిమి సంహారక మందులు, ఎరువులను వినియోగిస్తుండడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. భూసార పరీక్షల ప్రాధాన్యంపై రైతు సదస్సులు, సమావేశాల్లో వ్యవసాయాధికారులు, సిబ్బంది పదేపదే చెబుతున్నా.. రైతులు ఆసక్తి చూపడం లేదు. అంతేకాక భూసార పరీక్షల ఫలితాలను సమయానికి అందించడం లేదని తెలుస్తోంది. భూమిలోని లోపాలను తెలుసుకోకుండా ఇష్టారీతిన పొలాల్లో ఎరువులు, మందులను వాడుతుండడంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఆర్థికభారంతో కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. అదే భూసార పరీక్షలు చేయించుకుంటే భూమిలోని ఉదజని, లవణ సూచిక పోషకాలతో పాటు నత్రజని, భాస్వరం, పొటాష్‌ల లభ్యతను తెలుసుకునే అవకాశం ఉంటుంది. అందుకనుగుణంగా సాగు చేస్తే పంట దిగుబడి పెరగడంతో పాటు ఎన్నో ప్రయోజనాలుంటాయి. రైతులు మంచి ఆదాయంతో వ్యవసాయంలో నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంటుంది. రైతులు తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలి. ఈ సమయం అనుకూలమైంది. వేసవిలో దుక్కి సిద్ధం చేసుకొని అధికారులకు మట్టి నమూనాలను ఇస్తే వారే పరీక్ష చేసి నివేదిక అందిస్తారు. భూమిలోని పోషకాలు, లవణాల లభ్యత తెలుసుకుంటే వాటి ఆధారంగా ఏఏ పంటలు వేసుకోవాలో గుర్తించవచ్చు. అదేరీతిలో ఎరువులను కూడా వాడొచ్చు. గ్రామాల్లో నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

# నత్తనడకన మార్కెట్ నిర్మాణం



సంగారెడ్డి : సంగారెడ్డిలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయం పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొనుగోలుదారులు, వ్యాపారులకు ఇబ్బందులు తలెత్తకుండా.. ఒకేచోట అన్నిరకాల వెజ్, నాన్‌వెజ్, పూలు, పండ్లు తదితరాలు విక్రయించేలా జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.6.70 కోట్లు మంజూరు చేసింది. పట్టణంలోని బైపాస్ రోడ్డు మలుపు వద్ద పాత గృహనిర్మితి కేంద్రం ఆవరణలో రెండెకరాల స్థలాన్ని కేటాయించారు. మొత్తం 60 వెజ్, 26 నాన్‌వెజ్, పూలు 18, పండ్ల కోసం మొత్తం 104 దుకాణాలను నిర్మించాలని నిర్ణయించారు. నిర్మాణ పనులను 2021 డిసెంబరు 16న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మార్కెట్‌ను ఏడాదిలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అప్పట్లో మంత్రి కేటీఆర్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఏడాది గడిచినా పనులు కేవలం పునాదులు, ఫిల్లర్ల స్థాయిలనే ఉన్నాయి. నిర్మాణ సామగ్రి కూడా నాసిరకమైనది వాడుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి. నాణ్యత లేని స్టీల్, సిమెంట్, ఇసుకకు బదులు రాతిపొడి(డస్ట్)ని వాడుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడుతున్నారు. సంగారెడ్డి పట్టణంలో సమీకృత మార్కెట్ సముదాయం పనులు పూర్తయితే అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. పట్టణంలో లక్షకు పైగా జనాభా ఉన్నారు. వీరితోపాటు చుట్టుపక్కల గ్రామాలైన అంగడిపేట, తాళ్లపల్లి, కులబ్‌గూర్, ఫసల్‌వాది, కంది, మల్కాపూర్, ఇరిగిపల్లి తదితర గ్రామాల ప్రజలు కూరగాయలు, పండ్లు, పూలను కొనడానికి సంగారెడ్డికే వస్తుంటారు. ఆది, సోమ, గురు, శుక్రవారాల్లో పట్టణంలో సంతలు జరుగుతాయి. ఈ సమయంలో పాత బస్టాండ్, కలెక్టరేట్, పోతిరెడ్డిపల్లి, బైపాసరోడ్డు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. సమీకృత మార్కెట్ సముదాయం నిర్మాణం పూర్తయితే మాంసం, కూరగాయలు, పూలు, పండ్ల విక్రయాలు ఒకేచోట జరగడంతో ఇబ్బందులు తీరుతాయి. అందుకే అధికారులు స్పందించి మార్కెట్ సముదాయ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

# ఉమ్మడి జిల్లాలో పడిపోతున్న భూగర్భజలాలు

సూర్యాపేట :జోరుగా సాగు.. అతిగా బోర్ల వినియోగం.. పైగా వేసవి కాలం.. ఫలితం భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. ప్రజలు ఈ విషయం గమనించి బోర్ల వినియోగాన్ని తగ్గించినట్లయితే ఈ పరిస్థితి నుంచి కాస్తయినా బయటపడే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగానే కురియడంతో భూగర్భ జలాలు ఆశించిన స్థాయిలో ఉంటాయనుకున్నారు. కానీ రెండు నెలలుగా పరిస్థితి తలకిందులైంది. గత ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలలతో పోలిస్తే పరిస్థితి దారుణంగా ఉంది. ఇంకొంతకాలం వ్యవసాయానికి బోర్ల వినియోగం ఉండటంతో ఇంకా తగ్గు ముఖం పట్టే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాకాలంలో బావుల్లో చేతికందే స్థాయిలో నీరు ఉంది. అయితే యాసంగి ఆరంభం నుంచే తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం నీటిని చేదుకోవాల్సిన దుస్థితి నెలకొంది. బోర్లలో సైతం ఉబికివచ్చిన నీరు ప్రస్తుతం ఆగిఆగి వస్తున్నాయి. దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, నాగారం మండలాల్లో భూగర్భ నీటి మట్టాలు దారుణంగా పడిపోయాయి. గత ఏడాది నాగారంలో 2.75 మీటర్ల లోతులో ఉండగా ప్రస్తుతం 11.19 మీటర్లకు పడిపోయాయి. నూతనకల్ మండలంలో సైతం అదే స్థాయిలో తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది 4.05 మీటర్ల లోతులో ఉండగా.. ప్రస్తుతం 11.16 మీటర్ల లోతులో ఉన్నాయి. జిల్లాలో భూగర్భ జలాలు తగ్గుతూ వస్తున్నాయని, భవిష్యత్తులో ఇంకా తగ్గే అవకాశం ఉందని అధికారులు



అంచనా వేస్తున్నారు. నల్గొండ జిల్లాలోని దేవరకొండ, నకిరేకల్, మునుగోడు ప్రాంతాల్లో సైతం అదే పరిస్థితి నెలకొంది. పూర్తి స్థాయిలో తగ్గుముఖం పట్టాయి. యాదాద్రి జిల్లాలో తుర్కపల్లి, అడ్డగూడురు, రాజపేట మండలాల్లో నీటి మట్టం పడిపోయింది.

గ్రామీణ ప్రాంతాలు బోర్లపై ఆధారపడటంతో..ఈ సారి తాగునీటికి ఇబ్బందులుతప్పేలా లేదని తెలుస్తోంది.మరో రెండు నెలల్లో బోర్లు చాలా వరకు ఎండిపోయే పరిస్థితి. అధికారులు ఇప్పటి నుంచే మిషన్ భగీరథ నీటి ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నారు. వరికిసైతం మరో కొద్ది రోజులు నీటిని పెట్టాల్సి ఉంది. బోర్లు ఆగి పోస్తు ండటంతో పూర్తి స్థాయిలో పొలానికి నీరు సరిపోని పరిస్థితి నెలకొంది. దీంతో చేసేది లేక చివరి పొలాన్ని వదిలేస్తున్నారు.

# ఎరువుల తయారీతోనే సమస్యకు పరిష్కారం

నల్గొండ: పట్టణీకరణ ప్రభావంతో పట్టణాల్లో జనాభా ఏటా పెరిగిపోతుండగా.. నిత్యం టన్నుల కొద్దీ చెత్త వెలువడుతోంది. చెత్తను నిర్ణీత విధానంలో రీసైక్లింగ్ చేయకపోవడంతో.. డంపింగ్ యార్డుల్లో టన్నుల కొద్దీ పేరుకుపోతున్నాయి. నూతన పురపాలక చట్టం తెచ్చినప్పటికీ.. పట్టణాల్లో నిత్యం వెలువడే చెత్తను రీసైక్లింగ్ చేసి పర్యావరణానికి మేలు జరిగేలా ఎరువుల తయారీ చేపట్టక పోవటంతో సమస్య రోజురోజుకు పెరిగిపోతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పురపాలికల్లో రీసైక్లింగ్ చర్యలు అరకొరగానే సాగుతున్నాయి. తాజాగా ప్రభుత్వం సూర్యాపేట- నల్గొండ క్లస్టర్ పరిధిలో 11 పురపాలికల్లో ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని నిర్ణయించటంతో చెత్త రీసైక్లింగ్ ప్రక్రియ మళ్లీ చర్చలోకి వచ్చింది. పురపాలిక వాహనాల్లో ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరిస్తున్నారు. నేరుగా డంపింగ్ యార్డులకు తరలించి చేతులు దులుపుకుటున్నారు. 2007లో ఉమ్మడి రాష్ట్రంలో నాటి పురపాలక సంచాలకులు డాక్టర్ జనార్దన్‌రెడ్డి, ప్రాంతీయ పర్యవేక్షకులు డాక్టర్ సత్యనారాయణ ప్రత్యేక దృష్టిసారించి డంపింగ్ యార్డులను ' వ్యర్థ్య సమర్థ నిర్వహణ పార్కులు'గా మార్చి ఎరువులు తయారు చేయించారు. కమిషనర్లు, పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారులకు, ఇంజినీరింగ్ అధికారులకు తగిన శిక్షణ ఇప్పించి ఎరువులు తయారు చేయించటంతో పాటుగా డంపింగ్ యార్డులను సుందరంగా తీర్చిదిద్దించారు. 2008లో మిర్యాలగూడ పురపాలికలో నాటి కమిషనర్ రాయప్రోలు రాంబాబు ఎరువుల తయారీ విజయవంతంగా చేపట్టగా.. అప్పటి పురపాలిక సంచాలకులు డాక్టర్ జనార్దన్‌రెడ్డి, ప్రాంతీయ పర్యవేక్షకులు డాక్టర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ముక్తేశ్వర్రావు డంపింగ్ యార్డును సందర్శించి అక్కడే భోజనాలు సైతం చేశారు. ఈ విధానాన్ని అన్ని పురపాలికల్లో అనుసరించాలని ఆదేశించినా.. ఆశించిన మేరకు ఫలితాలు రాలేదు. మరోవైపు కాలక్రమంలో ఎరువుల తయారీ ప్రక్రియ మిర్యాలగూడ పురపాలిక సహా ఇతర పురపాలికల్లో నిలిచి పోయింది. ప్రస్తుతం చెత్త గుట్టలుగా పేరుకుపోతోంది. రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలను ప్రభుత్వం తొమ్మిది క్లస్టర్లుగా విభజించింది. నల్గొండ క్లస్టరులో నీలగిరి మున్సిపాలిటీతోపాటు మిర్యాలగూడ, సూర్యాపేట, చండూరు, చిట్యాల, చౌటుప్పల్, దేవరకొండ,



నందికొండ, నేరేడుచర్ల, తిర్మలగిరి, హాలియా, హుజూర్‌నగర్ పట్టణాలను చేర్చారు. యాదాద్రి జిల్లాలోని మున్సిపాలిటీలను జనగాం క్లస్టర్‌లో చేర్చారు. ఆయా మున్సిపాలిటీల్లో వెలువడే వ్యర్థాలను నల్గొండ కేంద్రంగా పనిచేసే సీఅండ్‌డీ కేంద్రానికి తరలించి శుద్ధి చేసే విధంగా ప్రణాళిక తయారు చేశారు పురపాలికల్లో వ్యర్థాల తరలింపు బాధ్యతను ప్రభుత్వం ఐదునెలల క్రితం ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించింది.

పురపాలిక అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం వ్యర్థాల తరలింపు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించారు. అనుమతి పొందిన ఏజెన్సీ గతేడాది ఆగస్టులో పురపాలికల్లోని డంపింగ్ యార్డులను సందర్శించి డ్రోన్ సర్వేచేసి.. పేరుకున్న చెత్త నిల్వలను అంచనా వేశారు. చెత్తను రీసైకిల్ చేసేందుకు ప్రభుత్వం హర్షిత ఇన్‌ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు బాధ్యతలు అప్పగించింది. ఈ సంస్థ కొంతవరకు ప్లాంటు ఏర్పాటు సామగ్రిని తీసుకువచ్చి ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పురపాలికల డంపింగ్ యార్డుల్లో ఉంచింది. ప్లాంట్లు ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తున్నారు. నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు వ్యర్థాల తరలింపు ప్రక్రియ చేపట్టక పోగా నిల్వలు పేరుకుపోతున్నాయి. పలు ప్రాంతాల్లో వ్యర్థాల దుర్వాసనలను స్థానికులు భరించలేకపోతున్నారు. పొగతో ఇబ్బంది పడుతూ.. ఆందోళనలు చేస్తున్నారు.

# కేంద్రాల్లో ఆహ్లాదం.. చిన్నారుల వికాసం




నర్సాపూర్:జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నారు. ఇందుకోసం 11 ఎంపిక చేశారు. ఒక్కో దానికి రూ.3.50 లక్షల చొప్పున సీఎస్ఆర్ నిధులు మంజూరు చేశారు. జిల్లాలోని సమగ్ర శిశు అభివృద్ధి పథకం(ఐసీడీఎస్) ద్వారా నాలుగు ప్రాజెక్టుల పరిధిలో నర్సాపూర్-5, అల్లాదుర్గం-1, రామాయంపేట-2, మెదక్-3 ఎంపిక చేశారు. నర్సాపూర్ పరిధి రెడ్డిపల్లి, చిన్నచింతకుంట, జక్కపల్లి, నర్సాపూర్-2, మల్కాపూర్ ఉన్నాయి. ఎంపిక చేసిన కేంద్రాలకు రంగులు వేయించడం, ప్రహరీ నిర్మాణం, గోడలపై ఆకట్టుకునేలా బొమ్మలు వేయించడం చేస్తున్నారు. మూడేళ్ల లోపు చిన్నారులకు, గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అవసరమైన పౌష్టికాహారం చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. పరిశుభ్రంగా ఉంచి, ఆట వస్తువులను సమకూరుస్తున్నారు. గోడలపై ఆంగ్ల ఉచ్ఛరణకు సంబంధించిన పదాలు, తెలుగు, ఆంగ్లం అక్షరాలు, సీతాకోకచిలుకల బొమ్మలు, అక్షరాలను సూచించే చిత్రాలు, పండ్లు, కూరగాయలు, పూల మొక్కలు, పాలిచ్చే తల్లుల, చిన్నారుల చిత్రాలు ఆకర్షిస్తున్నాయి. చిన్నారుల సంరక్షణకు చర్యలు తీసుకోవడం ద్వారా కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు కేంద్రాలకు వచ్చినప్పుడు కొంత సమయాన్ని వెచ్చించేలాచర్యలు తీసుకుంటున్నారు. చిన్నారుల పరిస్థితిపై సీడీపీవోలు, పర్యవేక్షకులు,అంగన్వాడీ ఉపాధ్యాయినులు ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు. పోషణ్ అభియాన్, ఆరోగ్యలక్ష్మీ పథకం అమలు చేస్తున్నారు. ఆరు నెలల నుంచి ఏడాది లోపు పిల్లలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, కేంద్రాల్లో ఇచ్చే బాలామృతాన్ని బిడ్డకు ఎలా అలవాటు చేయాలో కూడా చైతన్యపరుస్తున్నారు. పిల్లల బరువు ఎత్తు కొలతలు, తక్కువ బరువు ఉన్నవారి పోషణ ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పిస్తున్నారు. కేంద్రాల ఆవరణలో పెరటి తోటల పెంపకం చేపడుతున్నారు. కొన్ని కేంద్రాలను ఎంపిక చేసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం. తద్వారా సాధించిన ఫలితాలను గమనించి భవిష్యత్తులో అన్ని కేంద్రాలను ఇదే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం. వీటిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. వసతుల్లో ఆదర్శంగా ఉంచడంతోపాటు, సేవల్లోనూ మెరుగుగా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం.

# నిర్లక్ష్యంతో వెనకబడి

మంచిర్యాల :మన ఊరు – మన బడి పథకం కింద చేర్చి నిధులు మంజూరు చేశారు. తాగునీటి వసతి, మరుగుదొడ్లు, కుర్చీలు, బెంచీలు వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు శిథిలావస్థకు చేరిన గదిని కూల్చివేసి నూతన భవనం నిర్మించాల్సి ఉంది. కానీ ఇంతవరకు పనులు పూర్తిచేయడం లేదు. మరుగుదొడ్డి పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేశారు. శిథిలమైన భవనాన్ని కూల్చే పనులు ఇటీవలే చేపట్టారు. సెలవు దినాల్లో పనులు చేయాల్సి ఉండగా ఓ వైపు పాఠశాల కొనసాగుతుండగానే మరో వైపు పనులు చేస్తున్నారు. దీంతో బోధనకు ఆటంకం ఏర్పడుతోంది. మధ్యాహ్న భోజనం వండేందుకు, విద్యార్థులు భోజనం చేసే సమయంలో భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన మన ఊరు – మన బడి పథకం జిల్లాలో నత్తనడకన కొనసాగుతోంది. మార్చి నెలాఖరు నాటికి పనులు పూర్తిచేయాలని పాలనాధికారి కచ్చితమైన ఆదేశాలు జారీచేసినప్పటికీ పలు ప్రాంతాల్లో నేటికీ పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. పనుల్లో వేగవంతం చేయాలని ఒత్తిడి తెస్తుండడంతో నాణ్యత లోపిస్తుందనే ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనులు చేయాల్సి ఉండగా అనేక పాఠశాలల్లో పనులు ప్రారంభం చేయలేదు.ఓ వైపు పాఠశాల కొనసాగుతుండగానే మరో వైపు పనులు చేస్తున్నారు. దీంతో బోధనకు ఆటంకం ఏర్పడుతోంది. మధ్యాహ్న భోజనం వండేందుకు, విద్యార్థులు భోజనం చేసే సమయంలో భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక



వసతులు కల్పించి గడువు దగ్గర పడుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో చేపట్టిన మన ఊరు– మన బడి పనుల్లో చేస్తున్న జాప్యంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్ల నిర్మాణాలు, ప్రహరీలు, అదనపు తరగతి గదుల నిర్మాణం పనుల్లో ఆలస్యమవుతుంది. కొన్ని చోట్ల గుత్తేదారులు, మరికొన్ని ప్రాంతాల్లో ఇసుక కొరత కారణంగా ఆలస్యమవుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. పనులు చేసే క్రమంలోనూ పలు పాఠశాలల్లో బోధనకు, మధ్యాహ్న భోజన నిర్వహణకు తీవ్ర ఆటంకమేర్పడుతుంది. ఈ ఆర్థిక ఏడాది పనులు పూర్తిచేసిన పక్షంలో మరికొన్ని పాఠశాలలను రెండో విడతలో ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు సమాచారం.

# క్షయవ్యాధిపై అవగాహన అవసరం

నల్లగొండ,: క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో అన్నిమళ్ల కొండల్‌రావు అన్నారు. ప్రపం చ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఎన్జీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్స పొంది రెగ్యులర్‌గా మందులు తీసుకుని, సరైన పౌష్ఠికాహారం తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు. జిల్లాలో రోజురోజుకు క్షయ వ్యాధుల సంఖ్య పెరుగుతోందన్నారు.వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల వ్యాధి తీవ్రత పెరుగుతుందని, ప్రాథమిక దశలోనే చికిత్స పొందితే నయమవుతుందన్నారు. అనంతరం ఎన్జీ కళాశాల నుంచి డీఎంహెచ్‌వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి కళ్యాణ్‌చక్రవర్తి, డాక్టర్ పుల్లారావు, వేణుగోపాల్‌రెడ్డి, హరికృష్ణ, అనూష, రవిప్రసాద్,




టీఎన్‌జీవోస జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, పద్మ, రఘురాంరెడ్డి, స్వరూపారాణి, హైమావతి, జానకి, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో జాప్యం.. రైతులకు శాపం




పరిగి:ఈ ప్రాంతం రైతుల జీవనాడి జయమంగళి నది. 32 ఏళ్ల తరవాత గత ఏడాది వరద నీటితో ఉప్పొంగి ప్రవహించింది. కాలువ గట్లు అక్కడక్కడ కోతకు గురయ్యాయి. కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా కొరిటెగెర తాలూకా దేవరాయన దుర్గ కొండల్లో పుట్టిన నది ఆ రాష్ట్రంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహించి చెర్లోపల్లి వద్ద పరిగి మండలంలోకి ప్రవేశిస్తోంది. వరద నీటిని పరిగి చెరువుకు మళ్లించేందుకు శ్రీరంగరాజుపల్లి సమీపంలో నదికి అడ్డంగా ఏడు షట్టర్ గేట్లను ఎన్నో ఏళ్ల కిందట నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మించారు. ఆలనాపాలన లేక పోవడంతో రెండు గేట్లు పనిచేయడం లేదు. చెరువుకు వరద ఎక్కువైతే గేట్లు మూసి వేయాలంటే అవస్థ పడాల్సిందే. వరద నీటి ప్రవాహంతో గేట్లకు రెండు వైపులా ఉన్న రాతి, సిమెంట్ బెడ్డింగ్ కోతకు గురైంది. బెడ్డింగ్ రాళ్లు కొట్టుకుపోయాయి. మరో సారి వరద వస్తే గేట్లు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద నీటిపైనే పరిగి, రొద్దం మండలాల్లోని చెరువులు ఆధారపడి ఉన్నాయి. వీటి పరిధిలో 3,700 ఎకరాలకు పైబడిన సాగు భూమి ఉంది. ఈ వేసవిలోపు షట్టర్ గేట్లతో పాటు, దెబ్బతిన్న రాతి బెడ్డింగ్ పనులు సత్వరమే పూర్తి చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.లి ఈ విషయంపై నీటిపారుదలశాఖ ఏఈ లక్ష్మీనారాయణ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 2019లో జైకా నిధులు రూ.16 కోట్ల వ్యయంతో పీకేపీ ప్రాజెక్టుతో పాటు కుడి, ఎడమ కాలువల పునరుద్ధరణతో పరిగి చెరువుకు నీరందించే కాలువలు, షట్టర్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కరోనా తదితర కారణాలతో పనులు చేపట్టడంలో జాప్యం జరిగిందని పేర్కొన్నారు. రూ.20 లక్షల వ్యయంతో కోతకు గురైన సిమెంట్, రాతి బెడ్డింగ్ పనులు పూర్తి చేయిస్తామని వెల్లడించారు.

# కళాశాలలకు నాక్ గుర్తింపు తప్పనిసరి




శ్రీకాకుళం ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలలకు నాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిడేషన్ కౌన్సిల్) గుర్తింపు తప్పనిసరి అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్మోహనరావు అన్నారు. ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో డిగ్రీ కళాశాల కరస్పాండెంట్స్, ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలన్నీ ఏడాదిలోగా నాక్ అక్రిడిడేషన్ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్ నాక్ గుర్తింపు సాధించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు చేపడుతోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల సాధన కోసం మాత్రమే నాక్‌కు వెళ్లొద్దని హితవు పలికారు విద్యార్థులకు మెరుగైన సేవలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో ప్రమాణాలు పాటించి జాతీయస్థాయిలో అత్యుత్తమ విద్యాసంస్థగా కళాశాలను నిలబెట్టేందుకు నాక్ గుర్తింపు అవసరమన్నారు. నాక్ గుర్తింపునకు 2017 వరకు ఒక పద్ధతి ఉండేదని, ఆ తర్వాత నాక్ గుర్తింపు ప్రక్రియలో ప్రభుత్వం పలు మార్పులు చేసిందన్నారు. నాక్ గుర్తింపునకు రూ.3.5 లక్షలను ఫీజు రూపంలో చెల్లించాలన్నారు. కళశాలల సౌకర్యార్థం 45 రోజుల్లో నాక్ గుర్తింపునకు ఎలా సన్నద్ధం కావాలో ఉన్నత విద్యామండలి మార్గదర్శకాలు రూపొందిం చిందని తెలిపారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్.ఎ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించిన సమావేశంలో ఆర్ట్స్, కామర్స్, లా ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదరుభాస్కర్, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.స్వప్నవాహిని, పలు కళాశాలలకు చెందిన కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



నక్కపల్లి:చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషా రాణి సూచించారు. నక్కపల్లిలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం వద్ద పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఎంపిక చేసిన మోడల్ పంచాయతీలు గోలుగొండ, కోటవురట్ల, నర్సీపట్నం, నాతవరం, నక్కపల్లి మండలాల నుండి రెండేసి పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది కు చెత్త నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిరీషా రాణి మాట్లాడుతూ, ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను వేయకుండా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల్లో మార్పు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ జీవన విధానంలో భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను వర్మీ కంపోస్ట్‌గా తయారు చేయాలని సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. సంపద కేంద్రాల జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, చెత్త సేకరణ, నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి డస్ట్ బిన్‌లు అందజేసి, వాటిలో తడి, పొడి చెత్త వేరు వేరుగా వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ మూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ, సర్పంచ్ జయ రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఆయా మండలాలకు సంబంధించి సర్పంచ్ లు, ఎంపీడీవోలు, ఈఓపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎవరికీ పట్టని రహదార్ల మరమ్మతులు

చిలకలూరిపేట : ఆ మార్గాల్లో ప్రయాణించి గమ్యస్థానానికి చేరడం ఏమోగాని ఒళ్లు మాత్రం హూనమవుతోందని, వాహనాలూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదార్లు వాపోతున్నారు సాధారణ రోజుల్లో దుమ్ము కొట్టుకుంటుంటే, వానాకాలంలో రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి ఇబ్బంది పడుతున్నారు. అయినా ఈ రోడ్లను బాగుచేయించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులకు మనసొప్పడం లేదు. యోజకవర్గ కేంద్రమైన చిలకలూరిపేట పట్టణానికి చుట్టుపక్కల అనేక గ్రామాల నుండి రాకపోకలు సాగుతుంతాయి. రైతులు తమ పంటలను అమ్ముకోవాలన్నా, దాచుకోవాలన్నా మార్కెట్, కోల్డ్ స్టోరేజీలకు చిలకలూరిపేటవైపు రావాల్సి ఉంటుంది. అయితే రహదార్లు సరిగా లేక పంట రవాణా ఇబ్బందిగా ఉంటోంది. ఈ ఇబ్బందులు పడలేని అనేకమంది తమ పంటను పొలాల వద్దే తక్కువ ధరకు అమ్ముకుంటున్న సందర్భాలూ ఉన్నాయి. చిలకలూరిపేట నుంచి ఉప్పమాగులూరు మీదుగా కోటావారిపాలెం వద్ద అద్దంకి నరసరావుపేట మార్గంలో కలిసే రోడ్లు, చిలకలూరిపేట పట్టణం నుండి ఇంజనంపాడు, మురికిపూడి, కోటప్పకొండ, గోవిందపురం, అప్పాపురం, నాదెండ్ల తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదార్లతోపాటు లింకురోడ్లు అధ్వానంగా




తయారయ్యాయి. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ పరిధిలోని ఈ రహదార్లన్నీ వానోస్తే ఆయా రోడ్లపైన ఉన్న గుంతల్లో నీరు నిలిచి ప్రయాణం కష్టతరమవుతోంది. చిలకలూరిపేట నుండి కోటప్పకొండకు వెళ్లే మార్గానికి మూణ్ణెల్ల కిందట పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు మరమ్మతులు చేయించినా వర్షాలకు దెబ్బతిని రహదారి దుస్థితి పూర్వ స్థితికే వచ్చింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ దుస్థితిపై దృష్టి పెట్టాలని రహదార్లను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. సాధారణ రాకపోకలతోపాటు రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి, రవాణా చేసుకోవడానికీ ఉపయుక్తమని చెబుతున్నారు.

# పంటనష్టం ఊసేదీ?



నరసరావుపేట : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు, కౌలురైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు మండలంలోని రావిపాడు, పాలపాడు గ్రామాల్లో పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు మాట్లాడుతూ వర్షాలు రైతుల్ని తీవ్రంగా దెబ్బతీశాయని, ఈ నేపథ్యంలో బాధిత రైతులకు పరిహారం కోసం 27న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాలో రైతులు, కౌలురైతులు పాల్గొనాలని కోరారు. పంటనష్టంపై ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చించాలని, పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేసి వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు 45 రోజు ల్లోగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పొలాలను అధికారులు అక్కడక్కడా కంటితుడుపు చర్యగా పరిశీలించారేగాని అసెంబ్లీ సమావేశాల్లో దీని ఊసే లేదని విమర్శించారు. అధికార పార్టీ ప్రజాప్ర తినిధులు సైతం పొలాలను సందర్శించలేదని అన్నారు. ఇప్పటికే రైతులు వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబ డులు పెట్టారని, తాజా వానలతో తీవ్రంగా నష్టపోయారని, మిర్చి, మొక్కజొన్న, అరటి, బొప్పాయి, మామిడి పండ్ల తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వెలిబు చ్చారు.

# ఆరోగ్య ఉప కేంద్రంలో విస్తృత వైద్యసేవలు



పంగులూరు: ఆరోగ్య ఉపకేంద్రం ద్వారా ప్రజలకు విస్తారమైన వైద్య సేవలు అందిస్తున్నామని, 14 రకాల వైద్య పరీక్షలు చేస్తూ, ప్రజలకు 67 రకాల మందులను పంపిణీ చేస్తున్నామని, మండలంలోని బయట మంజులూరు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం సురేఖ అన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేఖ మాట్లాడుతూ, బీపీ, షుగరు, హిమోగ్లోబిన్ (హెచ్‌బి) పరీక్షతోపాటు, 14 రకాల పరీక్షలను రోగులకు చేస్తున్నామని, బీపీ, షుగర్ మొదలైన చిన్న చిన్న వాటితో కలుపుకొని మొత్తం రోగులకు, 67 రకాల మందులను ఇస్తున్నామని చ . ప్రతిరోజు ఓపి 20 వరకు వస్తుందని, రోజు రోజుకూ ఓపీ సంఖ్య కొంతమేర పెరుగుతోందని చెప్పారు. ఈ-సంజీవని ద్వారా, టెలి కాన్ఫరెన్స్‌లో డాక్టర్ ద్వారా ఫోన్ చేసి, పేషంట్లతో మాట్లాడిస్తున్నామని, పేషెంట్లకు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారం అయ్యే విధంగా పనిచేస్తున్నామని అన్నారు. బయటమంజులూరు ఉపకేంద్రం పరిధిలో బయటమంజులూరుతో పాటు, భగవాన్‌రాజుపాలెం గ్రామం కూడా ఉందని, ఈ రెండు గ్రామాలు కలిపి గర్భిణులు 29 మంది, బాలింతలు ఐదుగురు, పిల్లలు (0-5) 192 మంది ప్రస్తుతం ఉన్నారని సురేఖ తెలిపారు. ప్రతి బుధవారం బయటమంజులూరు, శనివారం భగవాన్ రాజుపాలెం గ్రామాల్లోని పిల్లలకు వ్యాక్సిన్లు వేస్తుంటామని చెప్పారు. 104 ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా మొదటి మంగళవారం బయట మంజులూరు, మూడో బుధవారం భగవాన్ రాజుపాలెం గ్రామాల్లో రోగులకు డాక్టర్ పరీక్షలు చేసి మందులు ఇస్తుంటారని తెలిపారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా ఐరన్ టాబ్లెట్లను ప్రతి గురువారం స్కూల్లోని పిల్లలకు, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు సోమ, గురువారాల్లో డ్రాప్స్ వేస్తామని తెలిపారు. ప్రతిరోజూ గ్రామాల్లో ఫీవర్ సర్వే జరుగుతుందని, గ్రామంలో జ్వరం ఉన్నవాళ్లను గుర్తించి చికిత్స చేస్తున్నట్లు తెలిపారు. టీబీ ఉన్న వారిని కూడా గుర్తించి వారికి మందులు ఇవ్వడంతో పాటు, మందులను మింగించే పనిలో కూడా ఆశ కార్యకర్తలు సహకరిస్తున్నారని చెప్పారు. ఇంకా అనేక రకాల సేవలు ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తామంతా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) వి మాణిక్యం, ఆశాలు నల్లమద్ది సరిత, పుచ్చకాయల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పి పాఠశాలలో వసతుల కరువు



గోపాలపురం: గోపాలపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు మరుగుదొడ్లు లేక, తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైస్కూల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 730 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు. బాలికలు 344 మంది ఉండగా, బాలురు 386 మంది ఉన్నారు. వీరికి మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. మరుగుదొడ్ల కొరత, ఉన్న మరుగుదొడ్లు కూడా అస్తవ్యస్తంగా ఉండడంతో బాలికలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. హైస్కూల్ కాంపౌండ్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు కూడా వీటినే వినియోగించడంతో తగిన వసతులు లేక తీవ్ర అవస్థలు గురవుతున్నారు. అనేక సంవత్సరాల నుంచి బాలురకు మరుగుదొడ్లు వసతులు లేకపోవడంతో అత్యవసర సమయాల్లో వారు చెరువుల వద్దకు, పొలాలలోకు వెళ్లి కాలకత్యాలు తీర్చుకుంటున్నారని ఆవేదన చెందారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కాల కత్యాలు తీర్చుకునేందుకు చెరువులను, పొలాలను ఆశ్రయిస్తున్నామని వారు చెబుతున్నారు. బాలుర్లకు మరుగుదొడ్లు లేకపోవడంపై చాలా తీవ్ర సమస్య ఎప్పటినుండో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అగ్రహం వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితుల్లో చెరువుల వద్దకు లేక దూర ప్రాంతాలకు పొలాలలోకి వెళ్లి సమస్యను పరిష్కరించుకుంటున్నామని అన్నారు. విద్యార్థులకు మరుగుదొడ్లు లేకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాతల సహాయంతో 2017లో హైస్కూల్‌కు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అయితే మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు మంచినీరు అందించిన దాఖలాలే లేవని తల్లిదండ్రులు అంటున్నారు. ప్లాంట్ అసలు వినియోగంలోనే లేదని చెబుతున్నారు. సత్య సాయి బాబా మంచినీరు హైస్కూల్‌కు వచ్చేదని, అది కూడా సుమారు అనేక ఏడాదిన్నర నుంచి రావడం లేదంటున్నారు. దీంతో పంచాయతీ నీళ్లనే తాగుతున్నారు. ఆ నీరు తాగడం ద్వారా అనేక సమస్యలు వస్తున్నాయని ఆవేదన చెందారు. కొంతమంది విద్యార్థిని విద్యార్థులు ఇంటి వద్ద నుండి వాటర్ బాటిల్‌లు తెచ్చుకుంటున్నప్పటికీ అని సరిపోకపోవడంతో పంచాయతీ నీరునే తాగుతున్నామని చెప్పారు. పాఠశాల ఆవరణలో 2020లో రూ.కోటీ 20 లక్షల నాబార్డు నిధులతో ఆరుతరగతి గదులు కట్టేందుకు పనులు మొదలు పెట్టారు. కొత్త తరగతి గదులు నిర్మించేందుకు పాడుబడిన తరగతు గదులను తొలగించారు. తగినన్ని తరగతి గదులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నేటికీ ఆ తరగతి గదుల నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో ఆ పనులు నత్తనడక నడుస్తున్నాయి. అసంపూర్తిగా ఉన్న ఆ గదుల్లోనే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. సుమారు 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. నాబార్డు ద్వారా నిధులు సక్రమంగా రాకపోవడంతో పనులు నత్తనడకు నడుస్తున్నాయంటున్నారు.

# భూగర్భ జలాలే కీలకం



డెంకాడ : చిన్న రిజర్వాయర్లు, నదీ వ్యవస్థపై మన జిల్లా ఆధార పడి ఉందని, అందుకే భూగర్భ జలాలే ఎంతో కీలకమని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బి.ఉమాశంకర్ తెలిపారు. ఎంవిజిఆర్ కళాశాలలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 నాటికి అన్ని నివాసాలకు నిరంతరం తాగునీటి సరఫరాతో కుళాయి కనెక్షన్‌ను అందించే మిషన్‌ను గుర్తు చేశారు. భూగర్భ జలాల లభ్యతను పెంపొందించేందుకు పరిరక్షణ పద్ధతులు, రీఛార్జ్ మెలకువలను అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉద్బోధించారు. వ్యవసాయశాఖ శ్రీకాకుళం జిల్లా ఎఫ్‌టిసి డిప్యూటీ డైరెక్టర్ కె.త్రినాథస్వామి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న మంచినీటి వనరుల వినియోగాన్ని వివరించారు. అనంతరం ఎంవిజిఆర్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎల్ రాజు ఆధ్వర్యాన నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ముందుగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.రంగరాజు, ఎన్ఎస్ఎస్ పిఒ ఎన్.షణ్ముఖరావు, సివిల్ హెచ్ఒడి పి.మార్కండేయరాజు, సీనియర్ ఫ్యాకల్టీ ఎస్.చంద్రమౌళి, డిపార్ట్మెంట్ టిఅండ్ పి ఇన్‌ఛార్జి సిహెచ్‌వి రవిశంకర్ పాల్గొన్నారు. భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని ఎంపిపి శంబంగి లక్ష్మి తెలిపారు.స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకుడు గుంతలను తయారు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను వృద్ధి చేయొచ్చని పేర్కొన్నారు. నాటుకోళ్ల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఎంపిపి శంబంగి లక్ష్మి అన్నారు. వైకెపి కార్యాలయంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు లబ్ధిదారులకు నాటుకోళ్లు పంపిణీ చేశారు. అనంతరం ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, ఎంపిడిఒ అల్లు భాస్కరరావు పాల్గొన్నారు.

# మిర్చి పంట.. రైతు కంట్లో మంట

- ఆలస్యంగా సాగు
- తెల్ల, నల్ల తామర తెగుళ్ల దాడితో నష్టం



కూనవరం:పోలవరం ముంపు మండలాలలో మిర్చి పంట రైతు కళ్లలో మంట తెప్పిస్తున్నాయి. దీనికితోడు రెండేళ్లగా తెల్లతామర, నల్ల తామర తెగుళ్లు పంటపై దాడి చేయడంతో దిగుబడి రావడం లేదని రైతులు వాపోతున్నారు. మిర్చిధర ఒక క్వింటా రూ.18వేలు నుండి రూ.20వేలు వరకు ఉంది. అయితే పంట ఆలస్యంగా వేయడం,వదరల వల్ల పంట సాగు ఆలస్యం కాగా,తెల్ల,నల్ల తామర తెగుళ్లు ఉన్న పంటను నాశనం చేస్తున్నాయి. ముం పు మండలాల్లో అత్యధికంగా వేసే పంటలలో మిర్చి ఒకటి. ఇప్పుడు ఈ పంట వేయాలంటే రైతులు భయపడుతున్నారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల ఈ ఏడాది వరదలు ఎక్కువైన నేపథ్యంలో ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో వేయాల్సిన పంటలు రెండు నెలలు ఆలస్యంగా అక్టోబర్ నుండి నవంబర్ నెలల్లో వేయడం జరిగింది. మొదట మిర్చినారు పోసిన సమయంలోనే భారీగా వరదలు రావడంతో ఆ నారుముం పునకు గురై పాడైపోయింది. వరదలు తగ్గిన తరువాత మళ్లీ నారు పోసి పంట ఆలస్యంగా వేశారు. దీనికి తోడు రెండేళ్లగా తెల్ల తామర, నల్ల తామర తెగుళ్లు పంటపై దాడి చేయడంతో దిగుబడి రావడంలేదని రైతులు వాపోతున్నారు. మిర్చి ధర ఒక క్వింటా రూ.18 వేలు నుండి రూ.20వేలు వరకు ఉంది. అయినా తామర తెగులు పోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా వరదలు, తెగుళ్లు కారణంగా ఈ ఏడాది మిర్చి పంటకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు.

# నిధులు లేక మరమ్మతుకు నోచుకోని కాల్వలు

నరసరావుపేట: నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల పరిధిలో గత నాలుగేళ్లుగా నిధుల కొరతతో కాలువల మరమ్మతు పనులు నామమాత్రంగా జరుగుతున్నాయి. ఒకవైపు నీటితీరువా వసూలుకాకపోవడం, మరోవైపు గతేడాది చేసిన పనులకు బిల్లులు బకాయిలు ఉండటంతో ఈ ఏడాది కాలువల మరమ్మతు ప్రశ్నార్థకంగా మారింది. తాజా బడ్జెట్‌లో కేవలం రూ.2 కోట్లు మాత్రమే నిధులు కేటాయించారు. ఈ సొమ్ము ఇప్పటికే చేసిన పనుల బకాయిలకు సరిపోతుందని, కొత్తగా పనులు చేసే పరిస్థితి లేదని జలవనరులశాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఈసారి కూడా కాలువలు మరమ్మతు చేయని పక్షంలో ఆయకట్టు చివరి భూములకు సాగునీటి కష్టాలు తప్పవని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్లుగా కనీస నిర్వహణ పనులు కూడా చేయకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. కొన్నిచోట్ల కాల్వ కట్టలు కోతకు గురయ్యాయి. కాలువ లోపలి భాగంలోనూ పిచ్చిమొక్కలు, తూటుకాడ, గడ్డి పెరిగిపోయి మైనర్ కాలువల్లో నీరు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. గతేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు బాగుండటం, జలాశయంలో నీటిలభ్యత పుష్కలంగా ఉండటంతో నీటి కష్టాలు లేకుండా పంటలు గట్టెక్కాయి. ఈ ఏడాదైనా కాలువల మరమ్మతు చేస్తారని రైతులు ఆశిస్తున్నారు. నాగార్జునసాగర్ కుడి కాలువ పరిధిలో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఒంగోలు జిల్లాలు ఉన్నాయి. ఎడమ కాలువ పరిధిలో ఎన్టీఆర్ జిల్లాలో సాగర్ కాలువలు ఉన్నాయి. కుడి, ఎడమ కాలువల కింద 12 లక్షల ఎకరాలకుపైగా ఆయకట్టు ఉంది. ఆయా డివిజన్లలో క్షేత్రస్థాయి ఇంజినీర్లు కాలువలు పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేసి జలవనరులశాఖ ముఖ్య ఇంజినీరు కార్యాలయానికి ప్రతిపాదనలు పంపుతున్నారు. ఇక్కడి నుంచి ప్రభుత్వానికి పంపి ఆమోదం పొందాల్సి ఉంది. ఒక్కొక్క డివిజన్ నుంచి రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు మరమ్మతుకు నిధులు కావాలని ప్రతిపాదనలు వస్తున్నాయి. ఇప్పటికే సుమారు రూ.15 కోట్లకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చాయి. గతేడాది చేసిన పనులకు ఇంకా రూ.5 కోట్లకుపైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద రూ.2 కోట్ల నిధులు కేటాయించారు. నీటితీరువా కింద వసూలైన సొమ్ము కొంత ఉంది.



ఇవి పాత బకాయిలకే సరిపోతే కొత్తగా పనులు చేసే పరిస్థితి లేదు. కడా కూడా రూ.34 కోట్లను కాలువల మరమ్మతుకు బడ్జెట్‌లో కేటాయించారు. ఈ నిధులను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాజెక్టుల కింద ఖర్చు చేస్తారు. నీటితీరువా సొమ్ము లభ్యతను అనుసరించి కడా పనులకు అనుమతి మంజూరు చేస్తోంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇస్తే కానీ ఈ ఏడాది కాలువలు మరమ్మతు చేసే పరిస్థితి లేదని జలవనరులశాఖ ఇంజినీరు ఒకరు తెలిపారు. నాగార్జున సాగర్ కాలువల మరమ్మతు పనులు కాలువల్లో నీటి ప్రవాహం లేనప్పుడు చేయాలి. ప్రస్తుతం కాలువల్లో మార్చి నెలాఖరు వరకు నీటి ప్రవాహం ఉండే అవకాశముంది. ఏప్రిల్, మే నెలల్లో కాలువలకు నీటిని కట్టేస్తారు. ఈ కాలం కాలువల మరమ్మతు చేయడానికి అనువైన సమయం. మార్చి నెలాఖరు నాటికి క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వానికి పంపుతారు. అక్కడ ఆమోదం పొందితే ఏప్రిల్ తొలి వారంలో టెండర్లు పిలిచి పనులు అప్పగిస్తే సకాలంలో పనులు చేయడానికి వెసులుబాటు కలుగుతుంది. ఇందుకు ఇప్పటి నుంచి జలవనరులశాఖ స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలి. జూన్ నెలలో తాగునీటి అవసరాలకు కోసం కాలువలకు నీటిని విడుదల చేయాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ నెలలోనే పనులు ప్రారంభించేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఈ ఏడాది మరమ్మతు చేయకపోతే మేజరు, మైనరు కాలువల్లో నీరు ముందుకెళ్లే పరిస్థితి ఉండదు. ఈ విషయమై జలవనరులశాఖ ఇంజినీర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని, ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### అటకెక్కిన అభివృద్ధి-కనిపించని మార్చి సందడి

# ప్రారంభానికి నోచని 284 పనులు

పురపాలికల్లో మార్చి హడావుడి కరవైంది. నిధుల లేమితో మంజూరైన పనులు సైతం చేయలేక ఆర్థిక సంవత్సరాంతంలో స్తబ్ధత నెలకొంది.

గూడూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఆయా పురపాలక సంఘాల్లో సుమారు 284 పనులు ప్రారంభానికి నోచుకోకుండా (నాన్ స్టార్ట్) ఉన్నాయి. వీటికి రూ.31.05 కోట్ల అంచనాలతో పరిపాలన, సాంకేతిక అనుమతులు సైతం వచ్చాయి. ఇవికాకుండా మరికొన్ని పనులు టెండరు దశలో ఉన్నాయి. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రజల అత్యవసర సమస్యలు సైతం పరిష్కరించలేకపోతున్నారు. పలమనేరు పట్టణంలో పెద్దచెరువు సుందరీకరణ పనులతో పాటు మురుగును ప్రత్యేకంగా కాలువ ద్వారా మరోచోటకు చేర్చేందుకు రూ.1.5 కోట్లతో కాలువ నిర్మాణాన్ని 2019లో అప్పటి ప్రభుత్వం చేపట్టింది. మధ్యలో నిధులు రాకుండా పనులు నిలిచిపోయాయి. 14వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో పనులు ఆగినట్లు తెలుస్తోంది. గతంలో 14వ ఆర్థిక సంఘం నిధులకు గడువు తీరిపోతోందని తెలిసి అధికారులు తమ దగ్గర మిగిలిన మొత్తాన్ని విద్యుత్ బిల్లులకు సర్దేశారు. ఇక ఇప్పుడు ఆ నిధులు వచ్చే పరిస్థితి లేదు. కుప్పం పురపాలక పరిధిలో 25 వార్డులు ఉండగా తొమ్మిది వార్డుల పరిధిలో అభివృద్ధి పనులు ప్రారంభించలేదు. పురపాలక అభివృద్ధికి గాను రూ.66 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. అయితే నెలల గడిచినా బిల్లులు మంజూరు కాక పోవడంతో అన్ని పనులు అర్ధాంతరంగా నిలిచాయి. గుత్తేదారులు సైతం పనులు తీసుకునేందుకు ముందుకు రాకపోవడంతో వచ్చిన గుత్తేదారులతోనే



పనులు చేయిస్తున్నారు. ఒక్కో పురపాలికకు గతంలో రూ.10 నుంచి రూ.15 కోట్ల వరకు నిధులు మంజూరయ్యేవి. జనవరి నుంచే ఇంజినీరింగు అధికారులు అభివృద్ధి పనుల విషయంలో తీరిక లేకుండా ఉండేవారు. గుత్తేదారులు మార్చి వస్తుందంటే పరుగులు తీసేవారు. ప్రస్తుతం ఒక్కో పురపాలిక పరిధిలో రూ.5 కోట్లపైగానే బకాయిలు ఉండ టంతో పనులన్నీ అటకెక్కించారు. సాధారణ నిధులతో సిబ్బంది వేతనాలు సైతం చెల్లించే వీల్లేక దిక్కులు చూస్తున్నారు. పనులు పూర్తిచేయడానికి పాలకవర్గాలు చొరవ తీసుకుంటున్నాయని గూడూరు, సూళ్లూరుపేట కమిషనర్లు సాయినాథ్, నరేంద్ర కుమార్ తెలిపారు. కొన్నిచోట్ల అరకొరగా ఉన్న సాధారణ నిధులనే కేటాయిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# హద్దులు దాటుతున్న అక్రమాలు



పుత్తూరు : జిల్లా సరిహద్దుల్లో తనిఖీ కేంద్రాలు ఉన్నా అక్రమ వ్యాపారం నిరాటంకంగా సాగుతోంది. అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ పట్టించుకోవడం లేదనే బహిరంగ విమర్శలు ఉన్నాయి.. ఉమ్మడి జిల్లాలోని సత్యవేడు, నగరి, జీడీనెల్లూరు, చిత్తూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల పరిధిలోని తమిళనాడు సరిహద్దు, పలమనేరు, కుప్పం, పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల పరిధి కర్ణాటక సరిహద్దులో తనిఖీ కేంద్రాలు ఉన్నాయి.. జిల్లా నుంచి విలువైన ప్రకృతి సంపదైన ఎర్రచందనం, గ్రావెల్, గ్రానైట్ తరలిపో తుంటే బయటినుంచి మద్యం, గంజాయి, గుట్కాలు జిల్లాలోకి దర్జాగా వచ్చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రూపాయికే కిలో బియ్యం పక్కదారి పడుతోంది. అక్రమార్కులు వాటిని రూ.10కి కొనుగోలు చేసి కర్ణాటకలోని చింతామణిలో పాలిష్ పెట్టించి బాపట్ల జిల్లా కారంచేడు మీదుగా విదేశా లకు తరలిస్తున్నారు. మరికొంత బహిరంగ మార్కెట్‌లో రూ.25 నుంచి రూ.30కి విక్రయిస్తున్నారు.

ఇంత జరగు తున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. సత్యవేడు, నగరి, జీడీనెల్లూరు, చిత్తూరు, కుప్పం, పలమనేరు ప్రాంతాల్లో సారా తయారీ కుటీర పరిశ్రమగా మారింది. తరచూ ఎస్ఈబీ దాడుల్లో సారా పట్టుకోవడం, ఊటను ధ్వంసం చేస్తు న్నారు. ఇక్కడ తయారు చేసి తమిళనాడు సరిహద్దు గ్రామాల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని గ్రామాలకు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు వెళ్లడానికి సాహసం చేయలేని పరిస్థితి జిల్లాలో ఉందంటే పరిస్థితి ఎలా ఉందనేది వేరే చెప్పనక్క ర్లేదు.. చిత్తూరు, కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని శేషాచలం కొండల్లోని ఎర్రచందనం చెట్లపై తమిళనాడు స్మగ్లర్ల కన్నుపడింది. వారు భక్తుల్లా వచ్చి ఎర్రచందనం కొట్టి తమిళనాడు, కర్ణాటక మీదుగా విదేశాలకు తరలిస్తున్నారు. తమిళ స్మగ్లర్లతో కలిసి చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలకు చెందిన కొందరు ఈ వ్యాపారం చేస్తున్నారు. స్మగ్లర్లు ఎప్పటికప్పుడు రూ టు మారుస్తూ సరకులు సరిహద్దు దాటించేస్తున్నారు.. ఈ అక్రమ రవాణాను ప్రభుత్వం అరికట్టకపోతే భవిష్యత్తులో ఎర్రచందనం చెట్లు కనుమరుగు అయ్యే పరిస్థితి వస్తుంది. జిల్లాలో దొరికే గ్రానైట్‌కు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. తీసుకున్న అనుమతుల కన్నా అధికంగా తవ్వి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు అక్రమంగా తరలించి అక్కడి నుంచి దర్జాగా విదేశాలకు చేరవేస్తున్నారు. ఇసుక, గ్రావెల్ తరలించడం తమిళ నాడులో చట్టవిరుద్ధం. పట్టుబడితే అక్కడ క్రిమినల్ కేసులు పెడతారు. దీంతో అక్కడివారు జిల్లా సరిహద్దు ప్రాం తాల్లోని వ్యాపారుల పేరిట అనుమతులు తీసుకుని తమిళనాడుకు తరలిస్తున్నారు. సత్యవేడు, నగరి, జీడీ నెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాల నుంచి నిత్యం గ్రావెల్ తమిళనాడుకు తరలిపోతోంది.

# స్పందన అంతంతే!



అమరావతి:ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించడానికి ప్రతి సోమవారం మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచిస్తోంది. అయితే వివిధ కారణాలతో కొన్ని సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు పలుమార్లు తిరుగుతున్నా పరిష్కారం కావడం లేదు. మరికొన్ని పరిష్కారమైనట్లు యంత్రాంగం చూపుతున్నా దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్నింటిని నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం లేదు. ఇందులో ఎక్కువగా రెవెన్యూ సమస్యలతో పాటు బిల్లుల చెల్లింపులకు సంబంధించిన అంశాలు ఉంటున్నాయి. దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సమస్యలు ఎక్కువగా నగర, పట్టణాలు, మేజర్ గ్రామ పంచాయతీల కేంద్రంగా ఉంటున్నాయి. 501 మంది అసంతృప్తి.. గుంటూరు జిల్లా స్పందన కా ర్యక్రమానికి సంబంధించి డిసెంబరు 15 నుంచి మార్చి 2వ తేదీ వరకు 3013 అర్జీలను అధికారులు తీసుకున్నారు. ఇందులో అధికారులు పరిష్కరించామని చెప్పిన తర్వాత 501 మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. మరో 39 మంది వారి సమస్యను మళ్లీ రీఓపెన్ చేశారు. ఇందులో ఎక్కువగా గ్రామ పంచాయతీల పరిధిలోనివి కావడం గమనార్హం. కొన్ని తమశాఖ పరిధిలోకి రావని చెప్పి తిరస్కరించారు. కొన్ని సమస్యలు కింది స్థాయి అధికారే పరిష్కరిస్తారని చెప్పి మూసేశారు. గుంటూరు నగరపాలక సంస్థ, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాలు కొన్నింటిని పూర్తిగా పరిష్కరించలేదు. ఆడిట్ పెండింగ్ 37 ఫిర్యాదులు, నిర్ణీత గడువు తర్వాత పరిష్కరించినవి 141 ఉండగా ఇందులో పోలీసుశాఖ, జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం పరిధిలో ఎక్కువగా ఉంటున్నాయి. మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం కాని వాటితో జిల్లా కేంద్రానికి వస్తున్నా ఇక్కడ కూడా ఫిర్యాదుదారులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం కావడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో స్పందనకు 300కుపైగా అర్జీదారులు వస్తుండగా జిల్లాల విభజన తర్వాత గుంటూరు జిల్లా స్పందనకు ప్రతి సోమవారం వంద మందికి పైగా వస్తున్నారు. ఇక్కడికి వచ్చినవారికి సంతృప్తికరంగా పరిష్కారం లభిస్తే కొన్నాళ్లకు ఫిర్యాదుదారుల సంఖ్య తగ్గిపోవాలి. ఆ దిశగా అడుగులు వేయాల్సి ఉంది.


# పెరిగిన భారం.. తొలగని వ్యర్థం



పాలమూరు:పురపాలిక పారిశుద్ధ్య కార్మికులు పట్టణాల్లోని వార్డుల్లో మాత్రమే పనిచేయాలి. మురుగు కాల్వల్లో పూడిక తొలగించడం, రహదారులు, వీధులు శుభ్రం చేయడం, వ్యర్థాలను డంపింగ్ యార్డుకు చేర్చడం వారి విధులు. నాలుగేళ్ల క్రితం వరకు ఇలాగే పనిచేసేవారు. కొత్త పురపాలక చట్టం వచ్చాక పరిస్థితి మారిపోయింది. పురపాలక వార్డులతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోనూ రోజూ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సి రావడంతో పరిధి, పని భారం పెరిగింది. కార్మికుల కొరత తీవ్రమై శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిత్యం మల్లగుల్లాలు పడుతున్నారు. పారిశుద్ధ్య పనుల పరిధిని విస్తరించిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా పురపాలక పారిశుద్ధ్య విభాగంలో కార్మికుల సంఖ్య పెంచకపోవడం ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతోంది. జిల్లాకేంద్రంలో 18 వరకు ప్రభుత్వ పాఠశాలలు, ఒక జనరల్ ఆసుపత్రి, మూడు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆర్టీసీ బస్టాండు, జడ్పీ భవనం, జిల్లా పోలీసు కార్యాలయం, కొత్త కలెక్టరేట్ ఇలా 15 వరకు ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాల్లో పారిశుద్ధ్య చర్యలు, ఇతర పనులకు స్వీపర్లు, వాచ్‌మెన్లు, అటెండర్లు ఉంటారు. దాదాపు ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఆసుపత్రిలో ఈ మూడు పోస్టుల్లో నాల్గో తరగతి సిబ్బంది ఉన్నారు. అక్కడి పారిశుద్ధ్య పనులు వాళ్లే చూసుకునేవారు. ఇందుకు ప్రత్యేకంగా నిధులు కూడా కేటాయిస్తారు. మహబూబ్‌నగర్‌లోని 49 వార్డుల పరిధిలో 2,21,600 మంది జనాభా, 56,500 నివాసాలు ఉన్నాయి. పారిశుద్ధ్య పనుల పరిధి పెరిగి సిబ్బంది కొరత ఏర్పడటంతో వార్డుల్లో ముఖ్యంగా విలీన గ్రామాల్లో చెత్త పేరుకు పోతోంది. ఉన్న తక్కువ మంది స్వీపర్లు, కామాటీల్లో కొందరిని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల్లో పనులకు పంపిస్తున్నారు. మిగిలిన అతి కొద్ది మందితో పట్టణ వీధుల్లో పారిశుద్ధ్య చర్యలను నెట్టుకు రావాల్సి వస్తోందని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు పట్టణంలోని వీధుల్లో పారిశుద్ధ్య చర్యలకు 700 మంది వరకు కార్మికులు ఉండాలి. ప్రస్తుతం 442 మందే కార్మికులు పనిచేస్తున్నారు.

# అభివృద్ధి పేరుతో మట్టి దందా

వజ్రకరూరు:రహదారి నిర్మాణం పేరుతో, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ విలువైన మట్టిని వైకాపా నాయకులు తవ్వి అక్రమంగా తరలిస్తున్నారు. మండలంలోని తట్రకల్లు గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మఠం నుంచి గ్రామంలోకి బీటీరోడ్డు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఎర్త్ వర్క్ చేపడుతున్నారు. అందుకు అవసరమైన మట్టిని గ్రామంలోని ప్రభుత్వ భూమిలో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే తరలి స్తున్నారు. రహదారి పనులకు రూ.10 లక్షల బిల్లు ఇప్పటికే మంజూరైనట్లు అధికారులు తెలిపారు. దారికి ఇరువైపులా చదును చేయడానికి అవసరమైన మట్టిని కూడా ఇక్కడ నుంచే తరలిస్తుండటంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. మట్టి తవ్విన తర్వాత గుంతల్లో నీరు నిల్వ చేరుతాయని, వాటితో పశువుల దాహార్తి తీర్చవచ్చని, పంటలకు మందులు పిచికారీ చేయడానికి అవసరం అవుతాయని సదరు నాయకులు నచ్చజెప్పే ప్రయత్న



ం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికిగండిపడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై చరవాణిలో రెవెన్యూ అధికా రుల దృష్టికి తీసుకువెళ్లగా తమకేమి తెలియదని సమాధానమిచ్చారు.

# పల్లెల్ని ముంచెత్తుతున్న గుట్కా

మార్కాపురం : జిల్లాలోని మారుమూల పల్లెల్నీ గుట్కా ముంచెత్తుతోంది. న్యాయస్థానం ఉత్తర్వులున్నాయంటూ పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గత కొంతకాలంగా ఉదాసీనంగా ఉండడంతో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. బడ్డీ మొదలు సరకుల దుకాణం వరకు అన్నిచోట్లా అమ్మకాలు సాగుతున్నాయి. ప్రతి నెలా రూ. 10 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతున్నా అధికార యంత్రాంగం గుట్కా కట్టడికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి రూ.కోట్ల విలువ చేసే గుట్కా, పాన్ మసాలను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. ఇటు పోలీసులు, అటు ఆహార తనిఖీ అధికారులు పట్టించు కోకపోవడంతో అక్రమార్కులు ఆడింది ఆట .. పాడింది పాటగా మారింది. జిల్లాకు అధిక శాతం బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి గుట్కా వస్తోంది. ఇతర సరకుల మాటున వీటిని తీసుకొస్తున్నట్లు తనిఖీల్లో స్పష్టమవుతోంది. అయితే ఆహార భద్రత అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో పశ్చిమ ప్రాంతంలో అక్రమార్కులు పెద్దఎత్తున విక్రయాలు చేపడుతూ రూ. కోట్లు సంపాదిస్తున్నారు. తమకున్న పరిచయాలతో పోలీసు, సెబ్ అధికారులను దారిలోకి తెచ్చుకుని కార్యకలాపాలు నడిపిస్తున్నారు. దీంతో సరకు నిల్వ



కేంద్రాల వైపు యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు. పశ్చిమ ప్రకాశంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఓ అధికారి కనుసన్నల్లో మార్కాపురం, వైపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఈ అక్రమ వ్యాపారం సాగుతున్నట్లు తెలుస్తోంది. రూ.లక్షల విలువ చేసే సరకును నియోజకవర్గ కేంద్రాల్లో నిల్వ చేసి అక్కడి నుంచి మారుమూల గ్రామాలకు చేరవేస్తున్నారు. తరలించే ముందు సంబంధిత శాఖ అధికారులకు ముందస్తు సమాచారం కూడా ఉంటోందన్న ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారి ఆశీస్సులతో ఈ వ్యాపారం సాఫీగా సాగుతున్నట్లు తెలుస్తోంది.

# చెట్ల కిందే చదువులు!

బొమ్మనహాళ్,: బొమ్మనహాళ్ మండలంలోని వివిధ గ్రామాల్లో నాడు–నేడు కింద పాఠశాలల్లో పనులు ఆగిపోయాయి. ఫలితంగా విద్యాబోధన చెట్ల కింద, కల్యాణ మంటపాలు, ఆలయాలు, కమ్యూనిటీ భవనాల్లో సాగించాల్సిన దుస్థితి. మండలంలో నాడు–నేడు ఫేజ్–2 కింద 40 పాఠశా లలకు రూ.3.69 కోట్లు రివాల్వింగ్ ఫండ్ మంజూరు కాగా రూ.3.62 కోట్ల పనులు పూర్తి చేశారు.

చాలా చోట్ల భవన నిర్మాణాలు మొండి గోడ లకే పరిమితమయ్యాయి. దర్గాహొన్నూరు ఉన్నత పాఠశాలలో 18 అదనపు గదులకు ప్రతిపాదనలు పంపగా 15 గదులు మంజూరయ్యా యి.

ఒక్కో గదికి రూ.13 లక్షల చొప్పున మంజూరు చేసినట్లు హెచ్‌ఎం రవిప్రసాద్ తెలిపారు. మొదటి విడతగా రూ.46.86 లక్షలు విడుదలైనట్లు చెప్పారు. ప్రస్తుతం భవనాలు వింటిల్ లెవల్ వరకు పూర్తయ్యాయి. ఆ తర్వాత నిధులు రాకపోవడంతో పనులు ఆగిపోయాయి. ఫలితంగా 584 మంది విద్యార్థులను 13 గదుల్లో ఎలా కూర్చోబెట్టాలో తెలియక ఉపాధ్యాయులు అవస్థ పడుతున్నారు.

9, 6, 8వ తరగతుల విద్యార్థులను చెట్ల కింద కూర్చొబెట్టి విద్యాబోధన



సాగిస్తున్నారు. ఉంతకల్లు గ్రామంలో కూడా భవనాలు పూర్తికాక పోవడంతో పక్కనే ఉన్న రుక్మిణీ పాండురంగస్వామి కల్యాణ మంటపంలో పాఠాలు చెబు తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని, భవనాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**